FOR ADS......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :172 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం- 11 - ఫిబ్రవరి - 2026

## విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



విశాఖ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా

సీఎం చంద్రబాబుకు స్వయంగా చెప్పిన కేంద్రమంత్రి మనోహర్‌లాల్

విశాఖ, విజయవాడలో మెట్రోకు ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం

విశాఖ : విశాఖ మెట్రో రైలుకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి మనోహర్ లాల్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ లాల్ స్వయంగా ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ, విజయవాడ మెట్రోకు ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో మెట్రోకు పచ్చజెండా ఊపినట్లు సీఎంకు కేంద్రమంత్రి తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, మిగతా..2లో

## కొండాపూర్‌లో హైడ్రా కొరడా.. రూ.700 కోట్ల విలువైన భూమికి రక్షణ



జంగమోని కుంటను మాయం చేసిన కబ్జాదారుల యత్నం భగ్నం

4 ఎకరాల చెరువును చదును చేసి ప్లాట్లుగా మార్చేందుకు యత్నం

కబ్జాదారులపై కేసులు నమోదు చేసిన రెవెన్యూ అధికారులు

చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్న హైడ్రా

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన కొండాపూర్‌లో భారీ భూ కబ్జా యత్నాన్ని హైడ్రా అధికారులు అడ్డుకున్నారు. సుమారు రూ. 700 కోట్ల విలువైన 4 ఎకరాల 'జంగమోని కుంట' చెరువు భూమిని కబ్జాదారుల చెర నుంచి కాపాడారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం - మదీనగూడ మార్గంలో ఉన్న ఈ చెరువును కబ్జాదారులు పూర్తిగా మట్టితో నింపి చదును చేశారు. చెరువు ఆనవాళ్లు కూడా లేకుండా చేసి, దాన్ని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేశారు. మిగతా..2లో

### జగ్గారెడ్డిపై సదాశివపేటలో
## కేసు నమోదు


2


- ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ జగ్గారెడ్డిపై కేసు నమోదు
- పేదలకు, వృద్ధులకు డబ్బులు పంచారంటూ కేసు
- రేపే తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు

హైదరాబాద్ : మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిపై కేసు నమోదయింది. మున్సిపల్ ఎన్నికల నియమావళిని ఉల్లగించారని ఆయనపై సదాశివపేట పీఎస్ లో కేసు నమోదు చేశారు. సదాశివపేటలోని ఓ హోటల్ వద్ద

### మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు..
# సీఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి ఫైర్

- సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఆయున స్పష్టం చేశారు.





హైదరాబాద్, ఫిబ్రవరి 10: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. మిగతా..2లో

### సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్
# బహిరంగ లేఖ

- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా వేదనకు గురి చేయడం సరికాదన్న బండి సంజయ్
- ప్రభుత్వం కారణంగా 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృత్యు ఒడికి చేరుకున్నారని ఆవేదన
- హైదరాబాద్ నడిబొడ్డున ఆందోళన, దీక్ష చేస్తామని హెచ్చరిక



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం సరికాదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. పదవీ విరమణ చేసి రెండేళ్లయినా బెనిఫిట్స్ బకాయిలను చెల్లించ కపోవడం దుర్మార్గమని అన్నారు. రిటైర్డ్ అయ్యాక ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మానసిక వేదనకు గురి చేస్తుండటం క్షమించరాని నేరమని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృత్యు ఒడికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

### రూ.3.25 లక్షల కోట్లతో
## 114 రఫేల్ యుద్ధవిమానాలు


2

- 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం
- హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

ఢిల్లీ : భారత రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాలను భారీ సంఖ్యలో కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఫ్రాన్స్‌తో అతిపెద్ద రక్షణ ఒప్పందం కుదుర్చుకోనుంది. 3 లక్షల 25 వేల కోట్ల వ్యయంతో 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్

### ఐఐటీ కాన్పూర్ కు రూ.13.40 కోట్ల విరాళం
## 1976 బ్యాచ్ పూర్వ విద్యార్థుల దాతృత్వం

- ఐఐటీ కాన్పూర్ 1976 బ్యాచ్ కు 50 వసంతాలు పూర్తి
- ఆత్మీయ సమ్మేళనంతో స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణ
- దేశ, విదేశాల నుంచి తిరిగి క్యాంపస్ కు చేరుకున్న పూర్వ విద్యార్థులు


2లో

ఢిల్లీ : ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) కాన్పూర్ లో 1976 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమ కళాశాల పట్ల దాతృత్వం చాటుకున్నారు. ఆ క్యాంపస్ లో చదివి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా, ఆ పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ క్రమంలోనే తమ కళాశాలకు ఏకంగా రూ. 13.40 కోట్ల విరాళం అందించారు. ప్రస్తుతం ఈ బ్యాచ్ కు సంబంధించిన వారంతా ఉద్యోగాల రీత్యా దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. తమ 50 ఏళ్ల కిందటి విద్యార్థి జీవితాల జ్ఞాపకాలను గుర్తుచేసుకునేలా తిరిగి అందరూ అక్కడికి చేరుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

### భావితరాలను బలోపేతం చేసేలా

పూర్వ విద్యార్థులు 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమంలో ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ , ప్రొఫెసర్ మణీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ, "ఐఐటీ పూర్వ విద్యార్థులు తాము సాధించిన విజయాలు, పాటించే విలువల పట్ల గర్వంగా ఉంది. ఈ 1976 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం, స్వర్ణోత్సవ వేడుకలు వ్యక్తిగత, వృత్తిపరమైన విజయంగా మాత్రమే పరిగణించం. ఈ కాలేజ్ పట్ల వారి శాశ్వత సంబంధాన్ని కూడా ఇది సూచిస్తుంది.

### అవిశ్వాస తీర్మానంపై
# ఓం బిర్లా కీలక నిర్ణయం

అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు రాకూడదని ఓం బిర్లా నిర్ణయం


వివరాలు 2లో..

ఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు రాకూడదని నిర్ణయించుకున్నారు. తనపై వచ్చిన అవిశ్వాస నోటీసు పరిష్కారం అయ్యే వరకు సభా కార్యక్రమాలకు హాజరుకావద్దని ఓం బిర్లా నైతిక కారణాలపై నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విపక్షాలు ఈ ఉదయం లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు సమర్పించాయి. లోక్‌సభ నియమావళి 94జ ప్రకారం ఈ నోటీసును మధ్యాహ్నం 1:14 గంటలకు సమర్పించినట్లు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. మొత్తం 118 మంది ఎంపీలు ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సంతకాలు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

#### ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు కూడా!

### చంద్రబాబు ప్రభుత్వం జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు చెబుతోందని జగన్ ఆరోపణ


2

- 11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శ
- 'కాగ్' లెక్కల ప్రకారం రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి కేవలం 1.97 శాతం మాత్రమేనని వెల్లడి
- పన్నుల వసూళ్ల వృద్ధిలో 23 రాష్ట్రాల్లో ఏపీకి 22వ స్థానం లభించిందని ఎద్దేవా
- అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉందని తీవ్ర విమర్శ

అమరావతి : వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

### కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో
# సీఎం చంద్రబాబు భేటీ

- వ్యవసాయాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు సలహాలు కోరానన్న సీఎం
- దేశ వ్యవసాయ జీడీపీలో ఏపీ వాటా దాదాపు 10 శాతం అని వెల్లడి
- ఏపీ అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కేంద్రమంత్రి ఆదేశం
- చంద్రబాబు నాయకత్వంలో ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారిందన్న శివరాజ్ సింగ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని మరో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంగళవారం సమావేశమయ్యారు. ఈ భేటీ చాలా ఫలప్రదంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. "దేశ వ్యవసాయ జీడీపీలో ఆంధ్రప్రదేశ్ వాటా 9.9 శాతంగా ఉంది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రమంత్రి సలహాలు, సూచనలు కోరాను. మా విజ్ఞప్తి మేరకు, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక యాక్షన్ ప్లాన్, వాల్యూ-ఎడిషన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని శివరాజ్ సింగ్ తన శాఖ అధికారులను ఆదేశించారు" అని వెల్లడించారు. త్వరలో కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలోనే మిగతా..2లో

### రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
## 14న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

- బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం





అమరావతి : రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు బుధవారం (11-02-2026) నుంచి ప్రారంభం కానున్నాయి. ముందుగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నెల 14వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. మిగతా..2లో

# సంపాదకీయం

## జీవించి ఉండటానికి నన్ను నేను ఒప్పించుకునే ప్రయత్నం నా కవిత్వం

మనుష్యులు తమతమ రోజువారీ యుద్ధాలను దాటడానికి పోరాటం ఎంత ముఖ్యమో పోనివ్వాలనే చూపూ అంతే ముఖ్య మని తెలిసిన కవి బివివి ప్రసాద్. అందుకే గెలుపు జ్వరం పట్టిన లోకంలో, ఓడిపోవడానికే ఎక్కువ ధైర్యం కావాలని ఇప్పటికి ఎన్నో యేళ్ళ క్రితమే తన కవిత్వంలో చెప్పగలిగారు. లోపలి ప్రపంచంతో నిజాయితీగా సాగే సంభాషణల్లో, కొంత ఆనందమూ, కొంత దిగులూ, కొంత ఆశా కొంత వెలితీ అన్నీ తెరలు తెరలుగా తనలోనే వచ్చిపోవడం మనిషికి తెలుస్తుంది. ఆ ఉద్వేగాల ఉధృతిని అర్థం చేసుకునేందుకు ఉపకరించే తాత్విక అన్వేషణతోకూడిన కవిత్వం బివివి గారిది. లోపలి మనిషిపట్లా, లోకంపట్లా, దయాపూరితమైన చూపును, ఆలోచనను, మెలకువను ఈ కవిత్వంలో నేను చూశాను. సీతాకోక రెక్కల్లోని ఆశను, వర్షపు చినుకుల సంగీతాన్ని, వెన్నెలరాత్రుల నిశ్శబ్దంలోని గాఢమైన శాంతిని ఈ పదాల్లో నుండీ అందుకున్నాను. బివివి ప్రసాద్ కొత్త కవిత్వ సంపుటి 'సృష్టి' విడుదలైన సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ. 'ఆకాశం' సంపుటితో మొదలై మీ కవిత్వ సంపుటుల్లో మీదైన శైలి ప్రస్ఫుటంగా కనపడుతూ వస్తోంది. దీని వెనుక ఉన్న సాధన, ప్రభావాలను చెప్పండి. 'ఆకాశం' రాసేనాటికి, శిల్పపరమైన ఎలాంటి కండిషన్ లేకుండా, నన్ను నేను వాక్యాల్లోకి తెరుచుకోవటం కొంత చాతనైంది అనుకుంటాను. అయితే నా వాక్యం నేను కనుగొనడానికి సహాయపడినవారు ముఖ్యంగా టాగోర్, ఖలీల్ జిబ్రాన్. పరమ ఉదాత్తమైనదాన్నే కవితా సమయంలో తాకాలని నేర్పారు వారు. తర్వాత ఇస్మాయిల్. కవిత్వంలోకి అనుభవాన్ని అనువదించడం, ప్రధానంగా, ఆయన నుండి వచ్చిందనుకుంటాను. మొదటి సంపుటి 'ఆరాధన'లోని కవితలలో ఏకరూప్యత లేకపోవటం గమనిస్తే, నాదైన వాక్యం కోసం తపన పడటం తెలుస్తుంది. 'నేనే ఈ క్షణం' సంపుటిలోని కవితల కాలంలోనే, విస్తృతంగా సాధన చేసిన హైకూ ప్రక్రియ నేర్పింది. గనుక జపనీయ కవుల ప్రభావం కూడా నా వాక్యాల్లో ఉండవచ్చును. శ్రీ రమణమహర్షి బోధించిన ప్రశ్న 'నేనెవరు' నా తాత్విక అన్వేషణకి మూలం. ఆ 'నేను'ను గురించి విస్తృతంగా, లోతుగా వివరించిన నిసర్గదత్త మహరాజ్‌ని చదవటం స్పష్టతనిచ్చింది. 'నేను'ను మరింత సూక్ష్మంగా బోధించినవారు శ్రీకాళహస్తిలోని సుబ్రహ్మణ్యంగారు. పూర్వ ఋషుల బోధలు, ఎకార్ట్ టోలీ వంటి ఆధునిక ద్రష్టల సూచనలు కూడా నా వెదుకులాటకి సహాయపడుతున్నాయి అనుకుంటాను. అయితే, అంతిమంగా ఎవరైనా తమదైన స్పష్టత, వెలుగు తామే పొందాల్సి ఉందనిపిస్తుంది. రూమి, టాగోర్ లాంటి తాత్వికకవుల్లో దైవం కోసం, దైవానుగ్రహం కోసం, సన్నిధి కోసం వెదుకులాట ఉంటుంది. మీ అన్వేషణకు దైవం కేంద్రం కాదు. ఎందుకు? పూర్వ తాత్వికకవులు సత్యాన్ని దైవంగా, గా, చూడబడేదిగా తలచటం ఎక్కువ, కొన్ని మినహాయింపులున్నా. సత్యం అని, చూసేవాడు అని, నేనే సత్యమని జ్ఞానులు చెబుతారు. కనక, నా ప్రయత్నమంతా నన్ను నేను తెలుసుకోవటం వైపే, నేను నేనుగా ఉండటం వైపే ఉంటుంది. రమణమహర్షి తనలో తాను సంస్థితం కావటం అంటారు. తెలియటం కూడా కాదు, అదిగా ఉండటం. అది సర్వ దర్శనాల లక్ష్యంగా తోచింది. ఒక ఆబ్జెక్ట్‌ని కవిత్వం చేయటంలో వెసులుబాటు ఉంటుంది. 'నేను'కీ ఆ వస్తువుకీ మధ్యనున్న ఖాళీలో ఎన్ని ఊహలైనా, నాటకీయత అయినా, ఎంత రసమైనా చొప్పించవచ్చును. కానీ 'నేను'ను కవిత్వం చేయటం దుస్సాధ్యం. కానీ, ప్రసాద్ అనే నేను, ఏమీకాని నేనుగా ఉండాలనుకున్నపుడు ఆ ప్రయత్నం, వెదుకులాట, దుఃఖం, ఆనందం కవిత్వంగా మారే వీలు కలుగుతుంది. ఆ చలనాలు కేవలం బౌద్ధికం కాకుండా, హృదయగతమైనప్పుడు అది కవిత్వంగా పండుతుంది. మీ కవితల్లో అధికభాగం 'నువ్వు' అని సంబోధిస్తూ రాస్తారు. దీనికేమైనా ప్రత్యేకమైన కారణం ఉందా? నా కవిత్వం నాతో నేను జరిపే సంభాషణ. కవిగా ఉన్న తాను, ఒంటరి తనతో జరిపే సంభాషణలో కవి, ఒంటరి మనిషిని ఉద్దేశించి చెబుతుంటాడు. ఈ ధోరణి ఉద్దేశపూర్వకంగా కాకుండా, సహజంగా నాలో ఏర్పడిందనుకుంటాను. గాఢమైన అనుభవంతో నిండిన ఒక మనిషి సాంత్వనగా పలుకుతున్న మాటల్లా వినపడుతుంది మీ కవిత్వం, అదే సమయంలో వాక్యాలు బోధ చేస్తున్నట్లు కూడా ఉండవు. ఇది ఎలా నిర్వహిస్తారు.

# పన్ను విధానాల్లో మార్పే విరుగుడు



ప్రపంచంలో ఆర్థిక అసమానతలు తగ్గడం లేదు. వివిధ దేశాలు, ధనికులు పేదలు, స్త్రీపురుషులు, విద్య, ఆరోగ్యం.. అన్నింట్లోనూ అంతరాలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ అసమానతలను పెంచి పోషించేలా ఉందని పారిస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సీనియర్ ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ లుకాస్ ఛాన్సల్ పేర్కొన్నారు. భారతదేశంలోనూ అసమానతలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. అంతరాలు తగ్గకపోవడానికి కారణాలు తదితర అంశాలపై ప్రపంచవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు చెందిన సుమారు 200 మంది ఆర్థిక శాస్త్రవేత్తలు, గణాంక నిపుణులు కలిసి 'ప్రపంచ అసమానతల నివేదిక-2026'ను రూపొందించారు. 'వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్' ఆధ్వర్యంలో జరిగిన ఈ అధ్యయనానికి లుకాస్, ప్రముఖ ఆర్థికవేత్తలు థామస్ పికెట్టి, రొవాడియా మెస్రిఫ్, రికార్డో నాయకత్వం వహించారు. ఈ అధ్యయన సమన్వయకర్త ప్రొఫెసర్ లుకాస్ ఛాన్సల్ 'ఈనాడు ప్రత్యేక ప్రతినిధి' ఎం.ఎల్.నరసింహారెడ్డికి ఇచ్చిన ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు...

అసమానతలపై అధ్యయనంలో తేలిన ప్రధానాంశాలేంటి?

ప్రపంచ జనాభాలోని మొదటి పదిశాతం మంది ఆదాయం మిగిలిన 90 శాతం మంది ఆదాయం కంటే చాలా ఎక్కువగా ఉంది. దిగువన ఉన్న యాభైశాతం పేదలు మొత్తం ప్రపంచ ఆదాయంలో పదిశాతంలోపే పొందుతున్నారు. సంపద మరింత కేంద్రీక ృతమై ఉంది. పైన ఉన్న పదిశాతం మంది మూడోవంతు ప్రపంచ సంపదను కలిగి ఉన్నారు. దిగువన ఉన్న యాభైశాతం మంది చేతిలో ఉన్న సంపద కేవలం రెండుశాతమే. మరింత లోతుగా పరిశీలిస్తే పైన ఉన్న పదిశాతం మందిలో కూడా బాగా శ్రీమంతులైన 0.001 శాతం మల్టీమిలియనీర్స్- మొత్తం ప్రజల్లో సగం మంది చేతిలో ఉన్న సంపదకంటే మూడు రెట్లు ఎక్కువగా కలిగి ఉన్నారు. వీరి వాటా స్థిరంగా పెరుగుతోంది. అత్యంత సంపన్నులైన ఈ 0.001 శాతం(సుమారు 60వేలమంది) సంపద 1995లో 3.8శాతం ఉండగా, 2025 నాటికి 6.1శాతానికి పెరిగింది. దీన్ని బట్టే అసమానతలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలూ జనవర్గాల నడుమ ఆర్థిక అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి?

సంపదలో అసమానతలు 1990వ దశకం నుంచి తీవ్రరూపం దాల్చాయి. పేదల సంపద వ ృద్ధిలో ఓ మోస్తరు ప్రగతే కనిపిస్తోంటే, పై అంచెలో ఉన్నవారి సంపద చాలా ఎక్కువగా పెరుగుతోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై చాలా కొద్దిమందే ఆధిపత్యం చలాయిస్తున్నారు. మరోవైపు కోట్లమంది కనీస అవసరాలకూ నోచుకోలేకపోతున్నారు. వాతావరణ మార్పుల ప్రభావం విషయంలోనూ అసమానతలున్నాయి. స్త్రీ, పురుషుల మధ్య సైతం తీవ్ర అసమానతలు నెలకొన్నాయి. సగటున పురుషుడు గంటకు సంపాదించే మొత్తంలో మహిళ ఆర్జన 32 శాతం మాత్రమే. ఇంటిపనికి చేసే శ్రమను పరిగణనలోకి తీసుకొంటే ఈ తేడా ఎక్కువగానే ఉంటుంది. మహిళలు ఎక్కువ గంటలు పని చేస్తున్నా, తక్కువగానే ఆర్జిస్తున్నారు. మహిళలు సగటున వారానికి 53 గంటలు పని చేస్తే, పురుషులు 43 గంటలే శ్రమిస్తున్నారు. దేశాల మధ్య సైతం అసమానతలు అధికంగానే ఉన్నాయి. సబ్‌సహారా ఆఫ్రికాలో ఒక విద్యార్థిపై చేసే ఖర్చుకంటే అమెరికాలో 40 రెట్లు ఎక్కువ. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి. ధనిక దేశాలు పేద దేశాల్లో ఎయిడ్ కింద ఖర్చు చేసేది జీడీపీలో 0.3 శాతం మాత్రమే. కానీ ఆయా దేశాల నుంచి తీసుకెళ్తున్నది ఒక శాతందాకా ఉంటోంది. అల్పాదాయ దేశాల్లో విద్య, వైద్యం, వాతావరణ మార్పుల నిరోధక కార్యక్రమాలను చేపట్టే పరిస్థితి కూడా లేదు.

సంపద, ఆదాయాలకు సంబంధించి భారతదేశంలో పరిస్థితేంటి?

ప్రపంచంలో అసమానతలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. పై అంచెలో ఉన్న పదిశాతం మంది జాతీయ ఆదాయంలో 58 శాతం వాటా కలిగి ఉండగా, దిగువన ఉన్న యాభై శాతం మంది వాటా 15 శాతం మాత్రమే. సంపద అసమానతలు ఇంకా ఎక్కువ. పదిశాతం మంది ధనికులు 65 శాతం సంపదను కలిగి ఉండగా, అగ్రశ్రేణిలోని ఒక శాతం మంది చేతిలో సుమారు 40 శాతం సంపద ఉంది. గడిచిన దశాబ్ద కాలంలో ఈ ఇరువర్గాల నడుమ ఆదాయ వ్యత్యాసాలు స్థిరంగా కొనసాగుతున్నాయి. మహిళా కార్మికుల భాగస్వామ్యం 15.7 శాతం మాత్రమే. మొత్తంగా భారత్‌లో ఆదాయం, సంపద, స్త్రీపురుష అసమానత్వం తీవ్రంగానే ఉన్నాయి.

అసమానతలను తగ్గించడానికి ఎలాంటి చర్యలు అవసరం?

ప్రభుత్వాలు అసమానతల గురించి మాట్లాడుతూనే ఉన్నా, సంపద మాత్రం కొందరి దగ్గరే మరింతగా పోగుపడుతోంది. పన్నుల విధానంలో ప్రభుత్వాలు ఆధునికతను అందిపుచ్చుకోకపోవడమే ఇందుకు కారణం. ఇక్కడ నేను ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాల గురించీ మాట్లాడుతున్నాను. ధనిక, పేద దేశాలనే తేడా లేదు. సమాజం ఎదుర్కొంటున్న వాస్తవిక సవాళ్లను ఎదుర్కోవడానికి అవి సిద్ధంగా లేవు. ఆధునిక ప్రపంచంలో ఆర్థిక వనరుల చలన స్వభావాన్నిబట్టి పెట్టుబడులు ఒక దేశం నుంచి మరొక దేశానికి సులువుగా వెళ్లిపోతున్నాయి. అత్యంత సంపన్నులు పన్ను ఎగవేయడాన్ని ఇది సులభతరం చేస్తుంది. కాబట్టి పన్నుల విధానంలో ఆధునికత అంటే సంపదపై పన్ను విధించడమే. అత్యంత పై స్థాయిలో అసమానతలు విపరీతంగా పెరుగుతుండటంతో ఇలాంటి చర్యలు అవసరం.

### ప్రభుత్వాలు గట్టి నిర?యాలు తీసుకుని అమలు చేసే పరిస్థితి ఉందా?

ఈ విషయంలో ప్రభుత్వాలు ఇంకా సందేహిస్తున్నాయి. వేచి చూస్తున్నాయి. నిరుటి జీ20 సదస్సులో అత్యంత ధనికుల నుంచి అధిక మొత్తంలో ఆదాయపన్ను వసూలు చేయడంపై నిర్దుష్టమైన ప్రతిపాదనలు రావడం మంచి పరిణామం. ప్రపంచవ్యాప్తంగా శతాధిక కోటీశ్వరులపై రెండుశాతం కనీస పన్ను విధించాలన్న ప్రతిపాదనకు ఇది దారితీసింది. ఇలాంటి వాటిని అన్ని దేశాల్లో స్వఛరేదంగా అమలు చేయవచ్చు. ఇవి జరగనంత వరకు అసమానతలు విపరీతంగా పెరుగుతూనే ఉంటాయి. ఇటీవలి కాలంలో ఆరోగ్యం, విద్యపై ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వాల దగ్గర వనరులు ఉండటం లేదు. శ్రీమంతుల్లో చాలామంది పన్ను చెల్లించకపోవడం కూడా ఒక కారణమే. వారి నుంచి పన్నులు వసూలు చేస్తే ప్రజోపయోగ కార్యక్రమాలకు వనరులు పెరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగిన సర్వేలన్నింట్లో అన్ని వర్గాలకు చెందిన అత్యధిక ప్రజలు ఈ విధానాలకు మద్దతు తెలిపారు. నాయకులు మాత్రం దీనికి సిద్ధంగా ఉన్నట్లు లేదు. కానీ ఏదో ఒక సమయంలో వాళ్లు కూడా ఒప్పుకొంటారు. నూతన పన్ను విధానాలే కాకుండా ప్రభుత్వాల దన్నుతో ప్రపంచవ్యాప్తంగా అసమానతల తగ్గింపును పర్యవేక్షించడానికి అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు కావాలి.

# సవాళ్ళ మధ్య ఏపీ వృద్ధిరేటు సవారీ!



గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వ అద్వాన్న ఆర్థిక విధానాలతో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక అరాచకం రాజ్యమేలింది. జగన్ ఆర్థిక ఉగ్రవాదం పుణ్యమా అని రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. రుణ చెల్లింపులు భారం రూ లక్ష కోట్లు దాటిపోయింది.204-205 రాజ్యాంగ అధికరణలను ఉల్లంఘించి, శాసనసభను దారితప్పించి నిధులు వ్యయంలో విశ ృంఖలంగా వ్యవహరించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని కాగ్ కూడా కడిగి పారేసింది. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన సియం చంద్రబాబు పన్నులు బాదుడు జోలికి పోకుండా కొత్త ఆదాయ వనరులను అన్వేషిస్తూ,మూల ధన వ్యయాన్ని పెంచుతూ రాష్ట్రాన్ని ప్రగతి పట్టించే బ ృహత్తర భాధ్యతను తన భుజస్క%శీ%దాల పై వేసుకొన్నారు.

ఇండిగో... ఎవరి చేతగానితనమీ పతనం

దుబారా ఖర్చులకు దూరంగా వుంటూ, గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొంటూ ఆంధ్రప్రదేశ్‌ని అభివ ృద్ధి బాట పట్టించడానికి ఏడాదిన్నరగా అలుపెరుగకుండా శ్రమిస్తూ సమర్ధ ప్రణాళికలు, విన్నూత్న విధానాలతో ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వ ఆర్థిక అరాచకాన్ని సరిదిద్ది 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీ వీ ఏ రూ 17,12,800 కోట్లు- జీఎస్టీపీ రూ 18,65,704 కోట్లు-మొత్తంగా 17.11 శాతం వ ృద్ధి సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకొని సియం చంద్రబాబు కాలంతో పోటీ పడుతున్నారు.

డీఏల మంజూరు ఇంకెప్పుడో!?

గాడిలో పడిన రాష్ట్ర అభివ ృద్ధి

ఆధునికతను అందిపుచ్చుకొని అదుతే వ్యూహంతో రెండంకెల వ ృద్ధిరేటు సాధించి నవ్యాంధ్రను ప్రగతిపథం బాటపట్టించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్రం రెండు అంకెల వ ృద్ధి రేటుతో సవారీ చేస్తుంది అనడానికి ప్రస్తుత ఆర్థిక వ ృద్ధి గణాంకాలే ఉదాహరణ. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు వంటి పలు రంగాల్లో మెరుగైన ఫలితాలతో రాష్ట్ర అభివ ృద్ధి గాడిలో పడింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వ ృద్ధి గణాంకాలను ఒక సారి పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్టీపీ మొత్తంగా 11.28 శాతం వ ృద్ధి నమోదు అయినట్లు సమాచారం. రూ.4,00,377 కోట్ల విలువైన జీఎస్టీపీ నమోదు కాగా, అదే సమయానికి భారతదేశ జీడీపీ 8.7 శాతం మాత్రమే.సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాల సాధన కోసం సియం చంద్రబాబు సమర్ధ నాయకత్వంలో ఏపీలో అమలుచేస్తున్న పాలసీలు ,విధానాలు రాష్ట్రాభివ ృద్ధికి దోహద పడుతున్నాయి.

కొమరం భీమ్ ఓ ద ృశ్యకావ్యం

### అన్ని రంగాల్లో ముందంజ

వ్యవసాయ రంగంలో 11.43 శాతం, హర్టీకల్చర్ 4.35 శాతం, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాల్లో 26.27 శాతం, లైవ్ స్టాక్ 4.18 శాతం వ ృద్ధి రేటు సాధించింది రాష్ట్రం. వరి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగి 24 శాతం వ ృద్ధి సాధించింది. 21.55 లక్షల వాణిజ్య వాహనాల రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం. జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. ఈ త్రైమాసికంలోనే 14.98 లక్షల మంది విమానాల్లో ప్రయాణించినట్లు రియల్ ఎస్టేట్ రంగంలో రూ.32,951 కోట్లతో 14.31 శాతం పెరుగుదల నమోదు అయినట్లు సమాచారం.ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరం జీఎస్డీపీ రూ.7,58,270 కోట్లు. వ్యవసాయరంగంలో 10.26 శాతం వ ృద్ధి నమోదైంది. పరిశ్రమల రంగంలో 12.05 శాతం, సేవల రంగంలో 11 శాతం వ ృద్ధి నమోదైంది. మొత్తం లక్ష్యంలో తొలి రెండు త్రైమాసికాలు కలిపి 41 శాతం జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోగా రానున్న రెండు త్రైమాసికాలు కలిపి జీఎస్డీపీ రూ.11,07,434 కోట్ల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతోంది.

వెండి తెరపై తొలి దళిత కథానాయిక పి.కె. రోజి

రెండంకెల వ ృద్ధి బాటలో ఏపీ

గత జగన్ ప్రభుత్వం ఆర్థిక అరాచకంతో వ ృద్ధి రేటు ఆరు శాతానికి పడిపోయింది. ఐదేళ్లలో రూ.ఏడు లక్షల కోట్ల విలువైన రాష్ట్ర స్థూల ఉత్పత్తిని (జీఎస్డీపీ) కోల్పోయి సుమారు రూ.76,195 వేల కోట్ల ఆదాయం తగ్గిపోయింది. నేడు ఆంధ్రప్రదేశ్ రెండు అంకెల వ ృద్ధి రేటు సాధించడం మంచి పాలనకు, సమర్ధ ఆర్థిక విధానాలకు లభించిన ఫలితం. పరిశ్రమలు, వ్యవసాయం, సేవల రంగం, మూడు విభాగాలు వేగంగా ముందుకు సాగినప్పుడు మాత్రమే రాష్ట్రం ఇంతటి వ ృద్ధి సాధ్యం అవుతుంది. గత ప్రభుత్వ అస్థిర ఆర్థిక విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం అయింది. కూటమి ప్రభుత్వం తీసుకొన్న సంస్కరణలు, పాలసీలు ఆంధ్రప్రదేశ్ రెండంకెల వ ృద్ధి రేటుతో దేశ ఆర్థిక పటంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచింది. సమర్ధ పాలన, పెట్టుబడుల సాధన, వ్యవసాయ బలోపేతం కలిసి రాష్ట్రాన్ని డబుల్ డిజిట్ గ్రోత్‌కు చేర్చాయి.

### అసలు సిసలు ఆర్థిక విప్లవం

ప్రభుత్వ దూరద ృష్టి తో సాధించిన ఆర్థిక విప్లవం అని చెప్పాలి. రెండు అంకెల వ ృద్ధి రేటు సాధించడం కొద్దీ రాష్ట్రాలకే సాధ్యం అవుతుంది. రెండు అంకెల వ ృద్ధి రేటు కేవలం గణాంకం కాదు, రాష్ట్ర ఆర్థిక శక్తికి, సమర్ధ పాలనకు, పెట్టుబడుల సాధన, ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు నమ్మకమైన సంకేతం. రాష్ట్ర అభివ ృద్ధి, సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇచ్చి ధ్వంసం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టి ఏడాదిన్నరలో ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించారు సియం చంద్రబాబు. రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్టీపీ మొత్తంగా 11.28 శాతం వ ృద్ధి సాధించడం గర్వించదగ్గ విషయం. సమర్ధ నాయకత్వం కింద. ముక్కోణపు వ్యూహంతో ఏపీ ముందుకు అడుగు వేస్తోంది. ఆంధ్రప్రదేశ్ అదుతేంధ్రప్రదేశ్‌గా, స్వరా?ంధ్రగా తనని తాను ఆవిష్కరించుకునే తరుణం రాబోతుంది.

# ప్రైవేటు పరిశోధనకు సర్కారీ దన్ను



క ృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు, సింథటిక్ బయాలజీ వంటి అధునాతన సాంకేతికతలే 21వ శతాబ్దిలో అభివ ృద్ధికి చోదక శక్తులు. వీటిలో రాణించాలంటే ఆర్‌అండ్‌డీకి పెద్దపీట వేయాలి. ముఖ్యంగా స ృజనశీలురను నియమించి, వారికి భారీగా నిధులూ, వసతులను కేటాయించాలి. రెండో ప్రపంచ యుద్ధం నుంచి అమెరికా ఇలాగే పనిచేసి అగ్రరాజ్యంగా ఎదిగింది. చైనా సైతం అదే బాట పట్టి నేడు అమెరికాకు పోటీ ఇస్తోంది. ఇండియా ఇప్పుడిప్పుడే ఆ దిశగా అడుగులు వేస్తోంది. చైనా 2008లో 'సహస్ర ప్రతిభల ఆకర్షక పథకం' ద్వారా విదేశాల నుంచి సుమారు ఏడు వేల మంది తన శాస్త్రవేత్తలు, వ్యవస్థాపకులను స్వదేశానికి రప్పించింది. 2011లో సహస్ర యువ ప్రతిభావంతుల ఆకర్షక కార్యక్రమంతో విదేశీ స ృజనశీలురనూ రప్పించుకోగలిగింది. కానీ- ఇదంతా అమెరికా, ఐరోపా దేశాల పరిశోధనా ఫలాలను కొల్లగొట్టడానికీ, మేధా హక్కుల చౌర్యానికీ డ్రాగన్ పన్నిన పన్నాగమని పాశ్చాత్య నిఘా సంస్థలు పసిగట్టాయి. దాంతో డ్రాగన్ ఆ పథకాల గురించి మాట్లాడటం మానేసి, 2023లో 'క్విమింగ్(జ్ఞాన సముపార్జన)' వంటి కార్యక్రమాలు చేపట్టింది. స ృజనశీలురకు భారీగా నగదు, గ ృహవసతి, వారి జీవిత భాగస్వాములకు ఉద్యోగాలు, పిల్లలకు చదువు వంటి సదుపాయాలను అందిస్తోంది. మరోవైపు, అమెరికాలో ట్రంప్ సర్కారు హెచ్-1బీ, గ్రీన్‌కార్డ్ పథకాలకు కోతపెట్టడాన్ని కూడా చైనా తనకు అనువుగా మలచుకుంటోంది. విదేశీ నిపుణులకు కె-వీసా పథకంతో ముందుకొచ్చింది. ఈ కార్యక్రమాల వల్ల నేడు ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, 5జీ, 6జీ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో డ్రాగన్ అమెరికాను సవాలు చేస్తోంది.

లక్ష కోట్లతో ప్రత్యేక నిధి

జిన్‌పింగ్ సర్కారు తమ యూనివర్సిటీలు, పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని ఏర్పరచింది. ప్రతిభావంతులకు సౌకర్యాలు సమకూర్చి గొప్ప ఫలితాలు సాధిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం మాత్రం హార్వర్డ్ వంటి విఖ్యాత విశ్వవిద్యాలయాలు, జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ, ఆరోగ్య సంస్థ, సైన్స్ ఫౌండేషన్‌లకు నిధులు తెగ్గోసేసింది. 'నాసా'కూ నిధులు తగ్గించేసింది! సైన్స్, టెక్నాలజీ రంగాల్లో దాదాపు అయిదు వేల రీసెర్చ్ గ్రాంట్లను రద్దు చేసింది. దీంతో ఆర్‌అండ్‌డీని ప్రైవేటు పరం చేయడమే ట్రంప్ ఉద్దేశమా అనే ప్రశ్న తలెత్తింది. అయితే, ఇక్కడ ట్రంప్ సర్కారు ప్రకటించిన 'స్టార్ గేట్' పథకాన్ని ప్రస్తావించాలి. దాని కింద ఓపెన్ ఏఐ, ఒరాకిల్, సాఫ్ట్ బ్యాంక్ వంటి ప్రైవేటు సంస్థలు ఏఐ రంగంలో 50వేల కోట్ల డాలర్ల పెట్టుబడి పెడతాయి. భారత్ కూడా ఆర్‌అండ్‌డీలో ప్రైవేటుకు పెద్దపీట వేయదలచింది. ఆ క్రమంలోనే కేంద్రం- ప్రస్తుత బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశోధన-అభివ ృద్ధి, నవీకరణ నిధి(ఆర్‌డీఐ)ని ప్రకటించింది. ఈ నిధులను ఆరేళ్లలో ఖర్చుపెడతారు. తొలి విడతగా రూ.20వేల కోట్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేస్తారు. ఏఐ, రోబోటిక్స్, బయోటెక్నాలజీ (డీప్‌టెక్) రంగాల్లో ప్రైవేటు పరిశోధన ప్రాజెక్టుల కోసం ఆర్‌డీఐ నిధి నుంచి స్వల్ప వడ్డీపై దీర్ఘకాలిక రుణాలిస్తారు. ఇందుకోసం 'ఫండ్ ఆఫ్ ఫండ్స్'ను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే అణు, అంతరిక్ష రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించిన కేంద్రం- డీప్‌టెక్, క్వాంటమ్ కంప్యూటింగ్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, హరిత ఇంధనాలు, జాతీయ భద్రతతో ముడివడిన రక్షణ సాంకేతికతల్లోనూ ప్రైవేటు పరిశోధనలకు ఊతమిస్తుంది.

జంకును పోగొట్టేందుకే...

అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌లో అంతరాగేమైన స్పెషల్ పర్పస్ ఫండ్(ఎస్‌పీఎఫ్)... లక్ష కోట్ల ఆర్‌డీఐకు నిర్వహణదారుగా ఉంటుంది. ఈ ఎస్‌పీఎఫ్ నుంచి ద్వితీయస్థాయి నిర్వహణ సంస్థలకు మూలధనం లభిస్తుంది. వీటిలో బ్యాంకింగేతర ఫైనాన్స్ సంస్థలు, ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు(ఏఐఎఫ్), అభివ ృద్ధి ఫైనాన్స్ సంస్థలు(డీఎఫ్ఐ) ఉంటాయి. ఆర్‌డీఐ పథకాన్ని అమలుచేసే బాధ్యతను కేంద్ర సైన్స్, టెక్నాలజీ శాఖ స్వీకరించినప్పటికీ- ఏయే కంపెనీలు, స్టార్టప్‌లకు నిధులివ్వాలనేది ఎంపిక చేయదు. మార్కెట్లో విజయం సాధించగల కంపెనీలను ఎంపికచేసే బాధ్యతను ద్వితీయ స్థాయి మేనేజింగ్ సంస్థలకు అప్పగిస్తుంది. ఇజ్రాయెల్‌లో యోజ్మా కార్యక్రమం, దక్షిణ కొరియాలో టెక్నాలజీ ఫండ్‌లు ఇదే మార్గాన్ని అనుసరించాయి. అమెరికా రక్షణ శాఖ, నాసా ఇచ్చిన నిధులూ ప్రోత్సాహకాల వల్లే సిలికాన్ వ్యాలీలో స్టార్టప్‌లు వరుస విజయాలు సాధించాయి. అలాగని ఆర్‌అండ్‌డీ ఎల్లవేళలా ఆశించిన ఫలితాలనే ఇవ్వకపోవచ్చు. కాబట్టి, దీనిపై భారీ పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేటు సంస్థలు వెనకాడతాయి. ఈ జంకును పోగొట్టడానికి ప్రభుత్వమే నిధులిచ్చి ప్రైవేటు నవకల్పనలను ప్రోత్సహించాలన్నది ఆర్‌డీఐ పథకం ఉద్దేశం. 2047కల్లా నవీకరణ ద్వారా వికసిత భారత్ సాధనకు ఆర్‌డీఐ పథకం తోడ్పడగలదని ప్రభుత్వం ఆశిస్తోంది. ట్రంప్ నిర?యాలతో హెచ్-1బీ, గ్రీన్‌కార్డుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో భారతీయ ప్రతిభావంతులు

# BSNL నుంచి న్యూ ఇయర్ గిఫ్ట్..
# ఒక నెల ఫ్రీ ఇంటర్నెట్.. అతి చవక ధరకే కనెక్షన్




sబీఎస్ఎన్ఎల్ తమ కస్టమర్లకు న్యూ ఇయర్ ఆఫర్ తీసుకొచ్చింది. అతి తక్కువ ధరకే హై స్పీడ్ వైఫై ప్లాన్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అత్యంత చౌక ధరకే ఇంటర్నెట్ సౌకర్యం పొందవచ్చు. అలాగే అతి తక్కువ ధరలో టీవీ ఛానెల్స్ వీక్షించే ప్లాన్ కూడా తెచ్చింది. కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ మొబైల్ నెట్‌వర్క్ సేవలే కాకుండా బ్రాడ్‌బ్యాండ్ సేవలు కూడా అందిస్తున్న విషయం తెలిసిందే. చౌకైన ధరలకే వైఫై ప్లాన్లను అందిస్తోంది. ప్రైవేట్ బ్రాడ్‌బ్యాంక్ ప్లాన్ల ధరలు అధికంగా ఉంటాయి. రూ.500 నుంచి వైఫై ప్లాన్లు ప్రారంభమవుతాయి. కానీ బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాంక్ కనెక్షన్లను అందిస్తోంది. దీంతో బీఎస్ఎన్ఎల్ వైఫై కనెక్షన్ తీసుకునేవారి సంఖ్య పెద్ద మొత్తంలో ఉంటుంది. ఎప్పటికప్పుడు బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లపై ఆఫర్లు ప్రకటిస్తున్న బీఎస్ఎన్ఎల్.. న్యూఇయర్ సందర్భంగా బంపర్ ఆఫర్ ప్రకటించింది.

**రూ.399కే బేసిన్ ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ తాజాగా రూ.399కే బేసిక్ ఫైబర్ ప్లాన్ తీసుకొచ్చింది. ఈ ప్లాన్ తీసుకున్నవారికి తొలి నెల ఫ్రీగా సర్వీస్ లభిస్తుంది. ఇక తర్వాత మూడు నెలల పాటు వైఫై రీఛార్జ్‌పై రూ.100 డిస్కౌంట్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో 60 ఎంబీపీఎస్ వరకు ఇంటర్నెట్ స్పీడ్ లభించడంతో పాటు నెలకు 3300 బీజీ డేటా పొందవచ్చు. 18004444 నంబర్‌కు వాట్సప్ ద్వారా '%ంఱ% అని మెస్సేజ్ పంపడం ద్వారా మీరు ఈ ప్లాన్ పొందవచ్చు. గతంలో ఈ ప్లాన్ ధర రూ.499 ఉండగా.. ఇప్పుడు న్యూ ఇయర్ ఆఫర్ కింద రూ.399కి తగ్గించారు. 3300జీబీ వరకు 60 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ స్పీడ్ వస్తుంది. ఆ తర్వాత 4 ఎంబీపీఎస్ స్పీడ్ పొందవచ్చు.

**రూ.61 రీఛార్జ్‌తో వెయ్యి ఛానెల్స్**

ఇక బీఎస్ఎన్ఎల్ ప్రీమియమ్ ప్యాక్ తీసుకొచ్చింది. దీని ద్వారా సెటాప్ బాక్స్ అవసరం లేకుండా టీవీ ఛానెల్స్ చూడవచ్చు. కేవలం రూ.61 రీఛార్జ్‌తో వెయ్యి ఛానెల్స్ చూడవచ్చు. అలాగే రూ.151తో లైట్ ప్లే హెచ్‌డీ ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మీరు హెచ్‌డీ ఛానెల్స్‌ను చూడవచ్చు. ఈ సర్వీస్ యాక్టివ్ చేసుకోవాలంటే 1800 444 నెంబర్‌కు వాట్సప్ ద్వారా మెస్సేజ్ చేయాలి.

## కేంద్రం కీలక నిర్ణయం.. మారనున్న ఇన్‌కమ్ ట్యాక్స్ రూల్స్.. అమల్లోకి కొత్త ఐటీ చట్టం




కొత్త ఐటీ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తోంది. 1961లో అప్పటివరకు ఉన్నవాటిల్లో మార్పులు చేసి కొత్త చట్టం అమల్లోకి తెచ్చారు. ఇప్పుడు వాటిల్లో కూడా మార్పు చేసి సరికొత్త చట్టం తీసుకురానున్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ చట్టం అమలు చేయనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించనుంది. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకొచ్చే కీలక బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో కొత్త ఆదాయపు పన్ను చట్టం ఎప్పటినుంచి అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆదాయపు పన్ను చట్టం 2025 ఇప్పటికే పార్లమెంట్ ఆమోదం పొందగా.. కొత్త ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. ఈ చట్టంలో ఏవేం ప్రత్యేకలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.


**సెక్షన్లు తగ్గింపు**

గతంలో ఆదాయపు పన్ను చట్టంలో ఉన్న 47 చాప్టర్లను 23కి తగ్గించారు. అలాగే 819 సెక్షన్లను 536కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇక షెడ్యూల్ సంఖ్య 16కి పరిమితం చేశారు. సెక్షన్ 10లో ఉన్న అన్ని మినహాయింపులను షెడ్యూల్స్‌లో చేర్చారు. వాడుకలో లేని పదాలను ఇప్పుడు తొలగించారు. ఇక ఇప్పటివరకు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించేటప్పుడు ఆర్థిక సంవత్సరం సెలక్ట్ చేసేటప్పుడు కన్ఫ్యూజన్ ఉండేది. అస్సెస్సుమెంట్ ఇయర్, ఫైనాన్సియల్ ఇయర్ వంటివి ఉండేవి. వీటి విషయాల్లో చాలా తికమక ఉండేది. కానీ ఇక నుంచి పన్ను సంవత్సరం అనేది పదం ఉపయోగించన్నారు. ఇక టీడీఎస్ అన్ని అంశాలను ఒకే సెక్షన్‌లో చేర్చారు. అలాగే ఇప్పటివరకు ఐటీ రైడ్స్ అంటే ఆఫీసులు, ఇళ్లు వాటిని ఎంచుకునేవారు. ఇకపై ఈమెయిల్స్, సోషల్ మీడియా అకౌంట్లు, క్లౌడ్ సర్వర్లు అనసీ చెక్ చేయనున్నారు.

**పాత పదజాలానికి ఎండ్ కార్డ్**

ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉపయోగించే పాత పదజాలానికి బదులు ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త పదజాలాన్ని అందుబాటులోకి తెచ్చారు. అలాగే క్రిప్టో, వర్చువల్, డిజిటల్ కరెన్సీకి కూడా హక్కులు వచ్చేలా కొత్త ఐటీ చట్టం రూపొందించారు. ఇక ఐటీ అధికారులకు రైడ్స్ విషయంలో విస్తృత అధికారులు కల్పించారు. ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ఐటీ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నారు.

## యూపీఐ యాప్స్ వాడేవారికి హెచ్చరిక.. ఇలాంటివి జరిగితే డబ్బులు పంపించకండి..




ఇటీవల సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు వినూత్న పద్ధతుల్లో జనాల్ని మోసం చేస్తున్నారు. యూపీఐ యాప్స్‌లో నకిలీ అకౌంట్లను సృష్టించి మోసం చేస్తున్నారు. దీంతో యూపీఐ యాప్స్‌లో ఎవరికైనా తెలియని వ్యక్తికి డబ్బులు పంపించేటప్పుడు జాగ్రత్తలు అవసరం. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. అన్నీ సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చేశాయి. ఏ సర్వీస్ కావాలన్నా మొబైల్ ద్వారా ఇంటి నుంచే చేసుకునే వెసులుబాటు లభించింది. టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో బ్యాంకింగ్ రంగం ముందు వరుసలో ఉంది. కస్టమర్లను ఆన్‌లైన్ ద్వారా అన్నీ సేవలు అందిస్తున్నాయి. అకౌంట్ ఓపెనింగ్ దగ్గర నుంచి నగదు లావాదేవీలు, క్రెడిట్ కార్డు, లోన్ సేవలు అన్నీ ఆన్‌లైన్ ద్వారానే అందిస్తున్నాయి. దీని వల్ల బ్యాంక్‌కు వెళ్లి క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం తప్పింది. మొబైల్ నుంచి సులువుగా బ్యాంక్ సేవలన్నీ పొందుతున్నారు. ఇక యూపీఐ రాకతో డిజిటల్ ట్రాన్సాక్షన్లు మరింతగా పెరిగాయి. ఒక నిమిషంలోనే ఎవరికైనా నగదు పంపించుకోవడం లేదా స్వీకరించడం, బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం లాంటి ఫీచర్లు ఉండటంతో యూపీఐ యాప్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. డిజిటల్ లావేదేవీలు పెరిగిన క్రమంలో సైబర్ నేరగాళ్లు తమ మోసాలకు దీనిని అడ్డాగా మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతూ సులువుగా డబ్బులు కొట్టేస్తున్నారు. బ్యాంక్ ఓటీపీలు, కేవైసీ అప్డేట్, యూపీఐ యాప్స్ పేరుతో లక్షల సొమ్ము కొల్లగొడుతున్నారు. డిజిటల్ పేమెంట్ మోసాల బారిన పడి దేశంలో లక్షల మంది తమ సొమ్మును

## ఐసీఐసీఐ కస్టమర్లకు బిగ్ అలర్ట్..
## జనవరి నుంచి కొత్త రూల్స్.. వాటిపై అదనంగా ఛార్జీలు..




ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు వాడుతున్నారా..? అయితే మీకు అలర్ట్. జనవరి నుంచి ట్రాన్సాక్షన్లు, రివార్డ్ పాయింట్లు, సర్వీస్ ఛార్జీలపై పలు మార్పులు చోటుచేసుకోనున్నాయి. జనవరి 15 నుంచి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. దీంతో క్రెడిట్ కార్డ్ వాడేవారు ముందే తెలుసుకోండి.. త్వరలో న్యూ ఇయర్ వస్తుండటంతో బ్యాంకులు తమ సర్వీసులకు సంబంధించి పలు మార్పులు చేస్తున్నాయి. బ్యాంకింగ్ సర్వీసులపై కొత్త ఏడాది నుంచి కొత్త రూల్స్‌ను అమలు చేసేందుకు రెడీ అవుతున్నాయి. క్రెడిట్ కార్డ్, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, యూపీఐ ఛార్జీలకు సంబంధించి కొత్త మార్పులు తీసుకొచ్చేందుకు బ్యాంకులు రెడీ అవుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోనే ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్ తమ కస్టమర్లకు కీలక ప్రకటన విడుదల చేసింది. ఐసీఐసీఐ కోరల్ రూపే క్రెడిట్ కార్డ్ ఉపయోగించేవారికి క్రెడిట్ కార్డు ఛార్జీలు, రివార్డ్ పాయింట్స్‌లో పలు మార్పులు చేసింది.

**కొత్త ఛార్జీలు**

క్రెడిట్ కార్డు ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లపై విధించే ఛార్జీలలో మార్పులు చేసింది. డ్రీమ్11, రమ్మీ కల్చర్, జంగ్లీ, %వీూా% వంటి ప్లాట్‌ఫామ్‌లలో నిర్వహించే లావాదేవీలపై 2 శాతం ఛార్జీ విధించనుంది. అలాగే అమెజాన్ పే,పేటీఎం, మోబిక్విక్, ఫ్రీఛార్జ్, ఓలా మనీ లాంటి థర్డ్ పార్టీ వాలెట్లలో క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు యాడ్ చేయాలంటే చార్జీలు విధించనుంది. రూ. 5 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లపై 1 శాతం ఛార్జీ వసూలు చేయనుంది. ఇక ట్రాన్స్‌పోర్టేషన్ మర్చంట్ కేటగిరీ కోడ్ రూ.50 వేలు దాటిన ట్రాన్సాక్షన్లకు 1 శాతం ఛార్జీ విధించనుంది. వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ నుంచి వీటిని అమల్లోకి తీసుకురానున్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ తెలిపింది.

**క్రెడిట్ కార్డు బిల్లు**

ఇక క్రెడిట్ కార్డ్ బిల్లును బ్యాంక్‌కు వెళ్లి చెల్లించాలనుకుంటే.. ప్రతి చెల్లింపు లావాదేవీకి రూ.150 వసూలు చేస్తారు. ఇక విదేశాల్లో భారత కరెన్సీలో నిర్వహించే ప్రతి లావాదేవీకి లేదా దేశంలోనే విదేశీ దేశంలో నమోదు చేసుకున్న వ్యాపారులతో భారత కరెన్సీలో నిర్వహించే లావాదేవీలకు రుసుము వర్తిస్తుంది.

## మతిపోగొట్టే రాబడి ఇస్తున్న గోల్డ్ ఋఖీలు..! 2026లో మరింత పెరిగే అవకాశం ఉందా అంటే..?




బంగారం, వెండి ధరలు 2025లో భారీ రాబడిని అందించాయి, ముఖ్యంగా గోల్డ్ లు 72 శాతం పైగా లాభపడ్డాయి. స్టాక్, క్రిప్టో మార్కెట్లను మించిపోయాయి. ప్రపంచ వడ్డీ రేట్ల తగ్గింపులు, బలహీనమైన డాలర్, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లతో బంగారం 'సేఫ్ హెవెన్'గా మారింది. బంగారం, వెండి ధరలు ఈ ఏడాది ఎలా పెరిగాయో అందరికీ తెలిసిందే. బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి భారీ రాబడి అందించాయి. ఈ సంవత్సరం అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆస్తులుగా ఉద్భవించాయి. ఇవి స్టాక్, క్రిప్టో మార్కెట్ల నుండి వచ్చే రాబడిని మించిపోయాయి. 2025లో బంగారం పెరుగుదల పెట్టుబడిదారులను ఈ మార్కెట్ వైపు ఆకర్షించింది ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్‌వరుసగా ఏడవ నెలలోనూ పెట్టుబడులు పెరిగాయి. డేటా ప్రకారం.. నవంబర్‌లో బంగారు లపై పెట్టుబడిదారుల ఆసక్తి బలంగా ఉంది. రూ.3,741 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఉత్తమ పనితీరు కనబరిచిన బంగారు లు 72 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి, పెట్టుబడిదారులకు వాటి ఆకర్షణను మరింత పెంచాయి. ఛాయిస్ వెల్త్ రిసెర్చ్ అండ్ ప్రొడక్షన్ విభాగాధిపతి అక్షత్ గార్గ్ మింట్ నివేదికలో మాట్లాడుతూ.. ర్యాలీ నిస్సందేహంగా బలంగా ఉందని, దీనికి మార్కెట్ వాతావరణం కొంతవరకు కారణమని అన్నారు. ప్రపంచ వడ్డీ రేటు తగ్గింపులను ఊహించి, సురక్షితమైన స్థలాలను వెతుక్కుంటూ పెట్టుబడిదారులు %ఋఖీ%లలోకి డబ్బును కుమ్మరించారు. దీనితో బంగారం ధరలు సాధారణం కంటే పెరిగాయి. అయితే డిమాండ్ వాతావరణం, బలమైన మద్దతు అలాగే ఉందని గార్గ్ స్పష్టం చేశారు, ఎందుకంటే కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేస్తూనే ఉన్నాయి, డాలర్ బలహీనంగా ఉంది. బలహీనమైన డాలర్ ఇతర కరెన్సీలను కలిగి ఉన్నవారికి బంగారాన్ని చౌకగా చేస్తుంది. ఇంకా కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తాయని భావిస్తున్నారు, దీనివల్ల వడ్డీ లేని బంగారాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది.

## వెండి ధర రూ.2.50 లక్షలకు చేరుతుందా..? ఆర్థిక నిపుణుల అంచనా ఎలా ఉందంటే?




గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది వెండి ధర 120 శాతం పెరిగి, రూ.2 లక్షల మార్కును దాటి, 46 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. సౌరశక్తి, ఇతర పారిశ్రామిక రంగాలలో డిమాండ్, పెట్టుబడిదారులు వెండిని సురక్షిత ఆస్తిగా చూడటం దీనికి కారణం. గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు బాగా పెరుగుతున్నాయి. మధ్యలో కాస్త హెచ్చుతగ్గులకు కూడా గురయ్యాయి. ఈ సంవత్సరం వెండి ధర బంగారం కంటే ఎక్కువగా పెరిగింది. ఒక సంవత్సరంలో వెండి ధర దాదాపు 120 శాతం పెరిగింది. ఇప్పుడు ఇదే వెండి ధర వచ్చే ఏడాది రూ.2.5 లక్షలకు మించి ఉంటుందని భావిస్తున్నారు. డిసెంబర్ 12న దేశీయ మార్కెట్లో వెండి ధర కిలోకు రూ.2 లక్షలకు పైగా చేరుకుంది. వెండి ధర గత 46 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. 1979 తర్వాత వెండి ధర ఇంత పెద్ద మొత్తంలో పెరగడం ఇదే మొదటిసారి. భవిష్యత్తులో కూడా వెండి ధర పెరుగుతూనే ఉంటుందని చెబుతున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాబోయే సంవత్సరంలో వెండి ధర రూ.2 లక్షల 40 వేల నుండి రూ.2 లక్షల 50 వేల వరకు పెరగవచ్చు. అంటే, ప్రస్తుత ధరతో పోలిస్తే వచ్చే ఏడాది వెండి ధర 25 శాతం పెరగవచ్చు. ఎప్రస్తుతం వివిధ రంగాలలో బంగారం డిమాండ్ పెరిగింది. పారిశ్రామిక ప్రపంచంలో ఈ లోహాన్ని పెద్ద మొత్తంలో ఉపయోగిస్తున్నారు. మరోవైపు ప్రజలు వెండిని కూడా పెట్టుబడిగా చూస్తున్నారు. సౌరశక్తి రంగంలో గత నాలుగు సంవత్సరాలలో బంగారం డిమాండ్ నాలుగు రెట్లు పెరిగింది. 2020లో సౌరశక్తి రంగంలో వెండి డిమాండ్ 94.4 మిలియన్ ఔన్సులు. ఇప్పుడు 2024లో, అదే డిమాండ్ 243.7 మిలియన్ ఔన్సులకు పెరిగింది. అందువల్ల, భవిష్యత్తులో బంగారం ధర రూ.2.5 లక్షల (కిలోకు) వరకు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు కూడా అంటున్నారు.

## కొత్త ఫోన్ కొనాలనుకుంటున్నారా? తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ ఫీచర్లు కావాలంటే దీనిపై ఓ




లావా తన అగ్ని 4 5%స్మార్ట్‌ఫోన్‌ను ఇండియాలో రూ.24,999 ధరకు విడుదల చేసింది. ఇది 1.5%ఖ ూవీూజుఱ 120 డిస్‌ప్లే, డైమెన్సిటీ 8350 చిప్‌సెట్, 50% కెమెరా, 5000% బ్యాటరీని కలిగి ఉంది.ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో క్లీన్ ఆండ్రాయిడ్ అనుభవాన్ని అందిస్తూ, బోల్డ్ సెకండరీ రియర్ డిస్‌ప్లేతో ప్రీమియం విభాగంలోకి అడుగుపెట్టింది. భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ లావా తన అగ్ని 4 లాంచ్‌తో ప్రీమియం లైనప్‌ను విస్తరించింది. ఇండియాలో దీని ధర రూ.24,999 గా ఉంది. బోల్డ్ సెకండరీ రియర్ డిస్‌ప్లేతో వస్తోంది. లావా అగ్ని 4ని దాని కొత్త ఎయిర్ ప్లాట్‌ఫామ్ కింద క్లీన్, నియర్-స్టాక్ ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్,-ఆధారిత ఫీచర్లతో వర్క్‌సెంట్రల్ స్మార్ట్‌ఫోన్‌గా నిలబెట్టింది అగ్ని 4 5+ 6.67-అంగుళాల 1.5%ఖ ూవీూజుఱ% డిస్‌ప్లేను 120 రిఫ్రెష్ రేట్, 2,400 నిట్స్ వరకు పీక్ బ్రైట్‌నెస్, స్లిమ్ బెల్స్‌తో ఫ్లాట్ ప్యానెల్‌ను కలిగి ఉంది. ఈ డిస్ప్లే చాలా హుషారైనదిగా, స్పష్టంగా కనిపిస్తుంది. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్/అతిగా చూడటానికి కచ్చితంగా అనుకూలంగా ఉంటుంది. ఇది మంచి ధ్వనిని అందించే, మల్టీమీడియా వినియోగాన్ని పెంచే డ్యూయల్ స్టీరియో స్పీకర్లతో కూడా వస్తుంది. లావా అగ్ని 4 ను మీడియాటెక్ డైమెన్సిటీ 8350 చిప్‌సెట్ శక్తివంతం చేస్తుంది, ఇది 4,300 లిక్విడ్ కూలింగ్ సిస్టమ్ ద్వారా సమర్థవంతమైన థర్మల్ మేనేజ్‌మెంట్ దీనికి ప్లస్‌పాయింట్. ఇది దాని విభాగంలో అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటి, ఇది సుదీర్ఘ గేమింగ్, రోజువారీ వినియోగం వంటి సామర్థ్యాలతో ఉంటుంది. 50% ప్రైమరీ కెమెరా, 8%ూ అల్ట్రా-వైడ్ కెమెరాతో డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ముందు భాగంలో 50% ఫ్రంట్ షూటర్‌ను కలిగి ఉంది. ఈ ఫోన్ 66% ఫాస్ట్ ఛార్జింగ్‌తో 5,000%వూూష్ట్ర% బ్యాటరీని కలిగి ఉంది.ొగోట్టుకుంటున్నారు. దీంతో మోసాల గురించి మీకు ముందే అవగాహన ఉంటే క్రిమినల్స్ బారి నుంచి తప్పించుకోవచ్చు. మీరు డిజిటల్ ట్రాన్సాక్షన్లు నిర్వహించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ఈ జాగ్రత్తలు పాటించండి డిజిటల్ పేమెంట్స్ చేసేటప్పుడు యాప్ నోటిఫికేషన్లను పరిశీలించండి

# సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య

## అన్నమయ్య జిల్లాలో విషాదం

## కుటుంబాన్ని కలచివేసిన దుర్ఘటన

అన్నమయ్య జిల్లా, బి.కొత్తకోట, : గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి ఆత్మ హత్య చేసుకోవడం జిల్లాలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. బి.కొత్తకోట మండల కేంద్రంలో నివాసం ఉంటున్న 1వ గ్రామ సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం తన నివాసంలో మంగళవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు, బైపాస్ రోడ్‌లోని తన ఇంటి లో సుబ్రహ్మణ్యం అపస్మారక స్థితిలో కనిపించడంతో కుటుం బ సభ్యులు, పొరుగువారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు.

### ఇటీవలే బదిలీ

మృతుడు సుబ్రహ్మణ్యం స్వస్థలం రామసముద్రం మండలం. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన బి.కొత్తకోటకు బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. కొత్త ప్రాంతం, పనిభారం, వ్యక్తిగత ఒత్తిళ్లు వంటి అంశాలు ఏమైనా కారణ మా? అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

### కుటుంబాన్ని వెంటాడుతున్న విషాదం

సుబ్రహ్మణ్యానికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆయన అకాల మర ణం ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులను చూసి అక్కడ ఉన్న వారి కళ్లూ తడిచాయి.

### కారణాలపై దర్యాప్తు

ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలే దు. ఎటువంటి సూసైడ్ నోట్ లభించలేదని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. కుటుంబ సభ్యులు, సహోద్యో గుల నుంచి సమాచారం సేకరిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బి.కొత్తకోట పోలీసులు తెలిపారు.

# ప్రొద్దుటూరు అభివృద్ధిపై జిల్లా యంత్రాంగం ఫోకస్

## నియోజకవర్గస్థాయి సమీక్షలో కీలక నిర్ణయాలు

## అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ

కడప జిల్లా, ప్రొద్దుటూరు, : ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందడుగు వేసింది. మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చేరుకూరి అధ్యక్షతన ప్రొద్దుటూరు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు ఎమ్మె ల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూకృష్ణ, జిల్లా రెవెన్యూ అధి కారి విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ, కడప జిల్లా జడ్పీ సీఈవో ఓబులమ్మ, ప్రొద్దుటూరు మున్సి పల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### శాఖల వారీగా అభివృద్ధిపై లోతైన సమీక్ష

సమీక్ష సమావేశంలో నియోజకవర్గ స్థాయిలో కొనసాగు తున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారుల వద్ద నుంచి వివరంగా తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్య, వైద్య సదుపాయాలు, రెవెన్యూ సంబంధిత సమస్య లు, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, శాంతి భద్రతల అంశాలు, పై అంశాలపై శాఖల వారీగా సమీ క్ష చేపట్టారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజలకు నేరుగా సంబంధించిన సమస్యలను వేగంగా పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అభి వృద్ధి పనుల్లో జాప్యం లేకుండా గడువు లోపు పూర్తి చేయా లని, నాణ్యతలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి ఫలి తాలు చూపాలని సూచించారు.

### ఎమ్మెల్యే సూచనలు ప్రజలకు లాభం చేకూరాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు ప్రత్యక్షంగా లాభం చేకూ ర్చేలా ఉండాలని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, ఫీల్డ్ లెవెల్ సమ స్యలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

### శాంతి భద్రతలు, పాలనపై ప్రత్యేక దృష్టి

ఏఎస్పీ విభూకృష్ణ శాంతి భద్రతల పరిస్థితిని వివరించగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాలనలో పారదర్శ కత, బాధ్యత కీలకమని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపే దిశగా నిర్వహించిన ఈ సమీక్ష సమావేశం కీలక నిర్ణ యాలకు వేదికగా మారింది. సమావేశం అధికారుల నుంచి శాఖల వారీగా వివరాలు సేకరించారు.

# రంజాన్ ఉపవాసాల వేళ
# ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ వెసులుబాటు

సౌహార్దానికి, సమానత్వానికి నిదర్శనంగా ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు

అమరావతి, : రంజాన్ మాసం ఇస్లాం మతాన్ని అనుసరించే కోట్లాది మంది ముస్లింలకు అత్యంత పవిత్రమైన కాలం. ఉపవాసా లు, ప్రార్థనలు, దానధర్మాలు, ఆత్మ నియంత్రణతో ఈ నెల మొత్తం గడుస్తుంది. ఇలాంటి పవిత్ర సందర్భంలో ముస్లిం ఉద్యోగుల ఆధ్యాత్మిక అవసరాలను గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల ఫిబ్రవరి 18వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు రంజాన్ ఉపవాసాల సందర్భంగా ముస్లిం ప్రభుత్వ ఉద్యోగు లకు (ఉపాధ్యాయులతో సహా) రోజూ ఒక గంట ముందుగా నే కార్యాలయం నుంచి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మానవీయతకు ప్రతిరూపమైన నిర్ణయం

ఉపవాసాల సమయంలో ఉదయం సూర్యోదయం నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు తీసుకో కుండా విధులు నిర్వర్తించడం శారీరకంగా కష్టసాధ్యమైన విషయం. ముఖ్యంగా సాయంత్రం సమయానికి ఇఫ్తార్ ఏర్పాట్లు, నమాజ్ నిర్వహణ కోసం సమయం అవసరం అవుతుంది. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం మత విశ్వాసాల పట్ల గౌరవాన్ని చాటుతూ ఈ వెసులు బాటు కల్పించింది. ఇది కేవలం సెలవు లేదా సడలింపు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం పట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఉపాధ్యాయులు సహా అందరికీ వర్తింపు

ఈ ఉత్తర్వులు విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు అందరికీ వర్తి స్తాయి. పాఠశాలల పనితీరుకు ఇబ్బంది కలగకుండా ప్రధానో పాధ్యాయులు, శాఖాధిపతులు తగిన ఏర్పాట్లు చేసుకోవా లని ప్రభుత్వం సూచించింది.

దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే విధానం

భారతదేశం మతసామరస్యానికి ప్రతీక. ప్రతి మతానికి, ప్రతి పండుగకు గౌరవం ఇవ్వడం మన రాజ్యాంగ ఆత్మ. రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు ముందస్తు వెసులుబాటు కల్పించడం ద్వారా ప్రభుత్వం ప్రతి పౌరుడి విశ్వాసాన్ని గౌరవిస్తుంది" అనే స్పష్టమైన సందేశాన్ని రాష్ట్రం దేశానికి అందిస్తోంది. ఇదివరకూ కూడా రంజాన్ సందర్భంగా ఇటువంటి ఉత్తర్వు లు జారీ అవుతుండగా, ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించడం సానుకూల స్పందన పొందుతోంది.

ముస్లిం ఉద్యోగుల్లో హర్షం

ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉపవాసాలతో పని చేయడం కష్టమైనా, ప్రభుత్వం మా అవసరాన్ని గుర్తించి ఈ వెసులు బాటు ఇచ్చింది. ఇది మాకు గౌరవంగా భావిస్తున్నాం" అని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.

సామాజిక సమరసతకు బలమైన సందేశం

మతాల మధ్య భేదాలు కాదు, సహజీవనం, పరస్పర గౌరవ మే భారతదేశ బలం. రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగు లకు ఒక గంట ముందుగా వెళ్లే అవకాశం ఇవ్వడం అదే బలాన్ని మరింత పటిష్టం చేస్తోంది. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ పరిపాలనలో మానవీయ దృక్ప థం, సమానత్వం, సౌహార్దం ఎంత కీలకమో మరోసారి రుజువైంది.

**కడప జిల్లా ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, ప్రొద్దుటూరు డివిజన్ ఏఎస్పీ విభూకృష్ణ, ఆర్డీఓ సాయిశ్రీ**



# ఏసీబీ వలలో ఏపీఎఫ్డీసి డివిజనల్ మేనేజర్ శ్రావణి

## అటవీ అభివృద్ధి సంస్థలో భారీ అవినీతి బట్టబయలు

కొత్తగూడెం / విశాఖపట్నం,: అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్డీసి)లో నెలకొన్న అవినీతి ముళ్లను ఏసీబీ అధికారులు ఒక్కసారిగా బయటకు లాగా రు. కొత్తగూడెం ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి ఏసీబీకి చిక్కడంతో రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేగింది. కోట్ల రూపాయల విలువైన అటవీ లావాదేవీ ల్లో భారీగా లంచం డిమాండ్ చేసిన ఈ వ్యవహారం, ప్రభుత్వ విభాగాల్లోని అవినీతికి అద్దం పడుతోంది.

### రూ.28 లక్షల డిమాండ్ లంచం తీసుకుంటూ
### రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ మధ్యవర్తులు

ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఆప రేషన్‌లో, అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెం ప్రాంతం లో లంచం వ్యవహారం బట్టబయలైంది. అటవీ ఉత్పత్తుల రవాణా, అనుమతుల విషయంలో టన్నుకు రూ.90 చొప్పు న మొత్తం రూ.28 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధి కారులు గుర్తించారు. ఈ డిమాండ్‌లో భాగంగా, రేంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపా లక్ష్మణ్ ద్వారా మొదటి విడతగా రూ.3.50 లక్షలు తీసుకుం టున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.

### పరారీలో ఉన్న శ్రావణిడ చివరకు
### విశాఖపట్నంలో పట్టివేత

లంచం వ్యవహారం బయటపడిన వెంటనే డివిజనల్ మేనేజ ర్ శ్రావణి పరారీలోకి వెళ్లింది. ఆమె కోసం ఏసీబీ ప్రత్యేక బృందాలు నిఘా కొనసాగించాయి. హైదరాబాద్, విశాఖ పట్నం సహా పలు ప్రాంతాల్లో గాలింపు చేపట్టగా, చివరకు ఆమె విశాఖపట్నంలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసు కున్నారు. ఆమె ముందస్తు బెయిల్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే, ఏసీబీ అధికారులు చాక చక్యంగా వ్యవహరించి ఆమెను అరెస్టు చేయడంలో విజ యం సాధించారు.

హైదరాబాద్‌లో రేంజర్ అదుపులోకిడ కీలక ఆధారాలు స్వాధీనం

ఈ కేసులో కీలక పాత్ర పోషించిన రేంజర్ రాజేందర్‌ను ఇప్ప టికే హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. లంచం లావాదేవీలకు సంబంధించిన పలు కీలక ఆధారాలు, డాక్యు మెంట్లు, కాల్ డేటా, నగదు లావాదేవీల వివరాలను ఏసీబీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

### అటవీ అభివృద్ధి సంస్థలో సంచలనం

లాంటి కీలక ప్రభుత్వ సంస్థలో ఉన్న ఉన్నతాధికారి ఢి ఈ స్థాయిలో అవినీతికి పాల్పడటం తీవ్ర చర్చకు దారితీ సింది. అటవీ వనరుల పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా ఏర్పా టైన సంస్థలోనే లంచాల వ్యవహారం వెలుగుచూడటంతో, ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### కోర్టులో హాజరు మరిన్ని పేర్లు బయటపడే అవకాశం

అరెస్టు చేసిన శ్రావణిని త్వరలోనే ఏసీబీ కోర్టు ముందు హాజ రు పరచనున్నారు. విచారణలో మరిన్ని అధికారుల పాత్ర బయటపడే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసు ద్వారా ూఖాళీణజలోని ఇతర లంచాల వ్యవహారా లపై కూడా దృష్టి వెళ్లే అవకాశం ఉంది.

### ఏసీబీకి అభినందనలు

సూక్ష్మంగా నిఘా పెట్టి, పరారీలో ఉన్న అధికారిని పట్టుకోవ డంలో ఏసీబీ అధికారులు చూపిన చాకచక్యానికి ప్రజల నుం చి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసు అవినీతి అధికా రులకు హెచ్చరికగా మారుతుందని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు.

# కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం చంద్రబాబు భేటీ

## వ్యవసాయ విప్లవానికి మరో కీలక అడుగు

న్యూఢిల్లీ /: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని భవిష్యత్ దిశగా నడిపిం చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక ముందడుగు వేశారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో వ్యవసా యం, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడు తున్న సంస్కరణలు, వినూత్న కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

### సేంద్రీయ సాగుపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వం సేంద్రీయ సాగు, సహజ వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యతను సీఎం చంద్రబాబు కేంద్రమంత్రికి వివరించారు. ముఖ్యంగా ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) కార్యక్రమం ద్వారా రైతులకు రసా యనాల భారాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి మార్గం సుగమం చేస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, నేల సారాన్ని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు కూడా దోహ దపడుతుందని సీఎం వివరించారు.

### పథకం కింద నిధుల కోసం వినతి

సేంద్రీయ సాగును మరింత విస్తృతంగా అమలు చేయాలనే లక్ష్యంతో, ౖాపీ=ూచీూవీ (గ్రతీశీఏశీఅశీఱ శీట ూశ్రీవతీఅఫ్వ చీబీతీఱవత్‌ం టశీతీ ూస్రతీఅఎబశ్రీబతీవ మీఘఱుస్త్రవఎవత్‌) పథకం



కింద ఆంధ్రప్రదేశ్‌కు తగిన నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు.

### ఈ నిధుల ద్వారా:

సహజ వ్యవసాయాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించడం రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు ఖర్చులు తగ్గించి లాభాలు పెంచే విధానాల అమలు వంటి అంశాలను మరింత బలోపేతం చేయవచ్చని సీఎం వివరించారు. కేంద్ర సహకారంపై సానుకూల స్పందన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. రైతుల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రం అమలు చేస్తున్న విధానాలు దేశానికి ఆదర్శంగా నిలవగలవని పేర్కొ న్నారు. ౖాపీ=ూచీూవీ పథకం కింద రాష్ట్రానికి సాధ్యమై నంత సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమా చారం.

### రైతు కేంద్రిత పాలనకు నిదర్శనం

ఈ భేటీ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా, రైతులను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిదర్శనంగా నిలి చింది. కేంద్రరాష్ట్ర సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసా య విప్లవం సాధ్యమవుతుందనే నమ్మకాన్ని ఈ సమావేశం మరింత బలపరిచింది.

### భవిష్యత్ దిశ

సేంద్రీయ సాగు, సహజ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత ల సమ్మేళనంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్ర వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందు కెళ్తోంది. ఈ క్రమంలో కేంద్రంతో జరుగుతున్న ఈ స్థాయి సంప్రదింపులు రాష్ట్ర రైతులకు కొత్త ఆశలను నింపుతున్నా యి.

# ప్రధాని మోదీతో రవీంద్ర జడేజా భేటీ

## దేశభక్తి, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన జడేజా

న్యూ ఢిల్లీ, :భారత క్రికెట్ స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, తన సతీమణి, గుజ రాత్ శాసనసభ సభ్యురాలు రివాబా జడేజాతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీపై జడేజా తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో స్పందించారు. "ప్రధాని మోదీతో సంభాషించే అవకాశం లభించడం నాకు గొప్ప అదృష్టం, గౌరవం. ఆయన ఆలోచనా విధానం, ఉత్సా హం, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం"అంటూ పేర్కొ న్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక క్రీడాకారుడి అభినందన మాత్రమే కాదుడ దేశం పట్ల, నాయకత్వం పట్ల ఉన్న గౌరవానికి నిద ర్శనంగా నిలిచాయి.

మోదీ క్రీడాకారులకు స్ఫూర్తి నాయకుడు

ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటి నుంచో క్రీడాకారులను ప్రత్యే కంగా ప్రోత్సహిస్తూ వస్తున్నారు. 'ఫిట్ ఇండియా', 'ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచడంలో మోదీ కీలక పాత్ర పోషించారు. రవీంద్ర జడేజా వంటి అగ్రశ్రేణి క్రీడాకారుడు, ప్రధాని ఆలోచనలు తనను ప్రభావితం చేశాయని బహిరంగంగా చెప్పడం యువతకు క్రీడాకారులకు

లి దేశవ్యాప్తంగా ఒక సానుకూల సందేశాన్ని ఇచ్చింది.సీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జడేజాకు 'ఏ గ్రేడ్' గౌరవం ఇదే సమయంలో బీసీసీఐ ప్రకటించిన తాజా సెంట్రల్ కాంట్రాక్టులు క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీశాయి.



ముఖ్యాంశాలు:

రవీంద్ర జడేజా ఏ గ్రేడ్ విరాట్ కోహ్లీ బీ గ్రేడ్ రోహిత్ శర్మ బీ గ్రేడ్ దేశానికి ఎన్నో విజయాలు అందించిన కోహ్లీ, రోహిత్ వంటి దిగ్గజాలు బీ గ్రేడ్‌కు పరిమితమవ్వడం సంచలనంగా మారగా అదే సమయంలో జడేజా ఏ గ్రేడ్‌లో కొనసాగడం విశేషంగా మారింది.

### ఎందుకు జడేజా ఏ గ్రేడ్‌లో

క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం మూడు ఫార్మాట్లలో స్థిరమైన ప్రదర్శన బ్యాట్, బౌల్, ఫీల్డింగ్‌లో సమాన ప్రాధాన్యం ఫిట్‌నెస్, క్రమశిక్షణ జట్టుకు అవసరమైనప్పుడు బాధ్యత తీసుకునే తత్వం ఈ అన్ని అంశాలే జడేజాను ఏ గ్రేడ్‌కు అర్హుడిగా నిలిపాయి. ఇది పేరు కన్నా ప్రదర్శనకే ప్రాధాన్యం అనే బీసీసీఐ స్పష్ట మైన సంకేతంగా భావిస్తున్నారు. క్రీడాకారుడిగా మాత్రమే కాదుడ వ్యక్తిత్వంగా కూడా జడేజా ప్రధాని మోదీతో భేటీ, దానిపై చేసిన సంయమితమైన వ్యాఖ్యలు, మరోవైపు క్రీడలో నిరంతర అంకితభావం రవీంద్ర జడేజాను కేవలం క్రికెటర్‌గా కాకుండా దేశభక్తి, క్రమశిక్షణ, వినయానికి ప్రతీకగా నిలబెడుతున్నాయి. దేశ నాయకత్వం పట్ల గౌరవం క్రీడలో స్థిరత్వం పనితీరుకు గుర్తింపు ఈ మూడింటి సంగమమే రవీంద్ర జడేజా.ప్రధాని మోదీతో భేటీ, బీసీసీఐ ఏ గ్రేడ్ కాంట్రాక్ట్ ఇవన్నీ యాదృచ్ఛికం కాదుడనిబద్ధతకు దక్కిన గౌరవం.

# ఏపీ యువతకు గ్లోబల్ చదువులు

## ఈ 19 నుంచే అమరావతిలో ఏఐ యూనివర్శిటీ ప్రారంభం

## దేశంలోనే తొలి ఏఐ యూనివర్శిటీకి ఆంధ్రప్రదేశ్ శ్రీకారం

అమరావతి, : నవ్యాంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తును గ్లోబల్ స్థాయికి తీసు కెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యూనివర్శిటీని అమరావతిలో ఏర్పాటు చేస్తూ, ఈ నెల 19 నుంచే కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రక టించింది. భవిష్యత్ ప్రపంచాన్ని శాసించబోయే ఏఐ టెక్నాలజీలో ఏపీ యువత వెనుకబడకుండా, ముందువరుసలో నిలబడాలన్న దృఢ సంకల్పంతో ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఎన్విడియాతో కీలక ఒప్పందం ఏఐ విద్యలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజం ఎన్విడియా (చీఎ×ఱ× ూా)తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో జరిగిన ఈ ఒప్పందం ద్వారా, ఏఐ యూనివర్శిటీకి ఎన్విడియా ప్రధాన భాగస్వామిగా వ్యవహరించనుంది. ఈ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి సిలబస్ అత్యాధునిక ఏఐ ల్యాబ్స్ గ్లోబల్ రీసెర్చ్ మెంటార్షిప్ ఇండస్ట్రీ–అకడమిక్ లింకేజెస్ విద్యార్థులకు నేరుగా అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ జీవో జారీ తక్షణమే కార్యకలాపాలకు గ్రీన్ సిగ్నల్ ఏఐ యూనివర్శిటీ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ఐటీ శాఖ అధికారిక జీవో జారీ చేసింది. తక్షణమే కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన మెమొరాండం కూడా విడుదల చేసింది. ఇది కేవలం ఒక విద్యాసంస్థ ప్రారంభం మాత్రమే కాదుడ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆర్థిక దిశను మార్చే కీలక నిర్ణయం గా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏఐ యూనివర్శిటీ ప్రత్యేకతలు చదువుతో పాటు పరిశోధన, ఉపాధి అవకాశాలు ఈ యూనివర్శిటీ ద్వారా ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ హెల్త్‌కేర్, అగ్రికల్చర్‌లో ఏఐ విని యోగం, స్టార్టప్స్, ఇన్నోవేషన్ హబ్‌లు వంటి విభాగాల్లో ప్రత్యేక కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థులు చదువుతో పాటు ప్రత్యక్ష పరిశోధనల్లో పాల్గొనే అవకాశం, అంతర్జాతీయ ప్రాజెక్టులపై పని చేసే వేదిక కూడా లభించనుంది.

### ఏపీ యువతకు గ్లోబల్ గేట్‌వే

విదేశాలకు వెళ్లకుండానే అంతర్జాతీయ విద్య ఇప్పటివరకు ఏఐ, హైటెక్ చదువుల కోసం యువత విదేశాల వైపు చూస్తుండేది. కానీ ఇకపై అమరావతే గ్లోబల్ ఏఐ ఎడ్యు కేషన్ హబ్‌గా మారనుంది. ఖరీదైన విదేశీ చదువుల అవసరం తగ్గుతుంది.స్థానిక యువ తకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు. రాష్ట్రంలోనే టెక్నాలజీ ఎకోసిస్టమ్ అభివృద్ధి సాధ్యమవుతాయి. 'స్కిల్ ఆంధ్ర'కు పునాది విజన్‌తో ముందుకు అడుగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగు ణంగా, మంత్రి నారా లోకేష్ యువత కేంద్రంగా రూపొందిం చిన ఈ ఏఐ యూనివర్శిటీ. స్కిల్ ఆంధ్ర డిజిటల్ ఆంధ్ర' లక్ష్యాలకు పునాదిగా నిలవనుంది. ఇది కేవలం విద్యాసంస్థ కాదుడ రేపటి ఆంధ్రప్రదేశ్‌కు బ్రెయిన్ పవర్ తయారు చేసే ఫ్యాక్టరీ అని చెప్పవచ్చు.

ముగింపు

### ఏఐ యుగంలో ఏపీ ముందంజ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ కాలం లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రా న్ని టెక్నాలజీ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టే చారిత్రాత్మక మలుపుగా నిలవనుంది. ఏపీ యువతకు ఇది ఒక అవకాశం కాదుడభవిష్యత్తు దిశను మార్చే విప్లవాత్మక అవకాశము.

# ఆటోకి డబ్బులు లేకడ బైక్‌పై 10 కిలోమీటర్లు మృతదేహం తరలింపు

ప్రభుత్వ వైద్య వ్యవస్థ వైఫల్యాన్ని ఎండగట్టిన బాపట్ల ఘటన

బాపట్ల, : ప్రభుత్వాలు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న వేళడ ఆ మాటలన్నీ కాగితాలకే పరిమితమని నిరూపించే హృదయ విదారక ఘటన బాపట్ల జిల్లాలో చోటుచేసుకుంది. కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు గుండెపోటుతో బాపట్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రాణం పోయిన బాధ ఒకవైపు ఉంటేడ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లే పరి స్థితి లేక కుటుంబసభ్యులు మరోసారి చావు కన్నా పెద్ద వేదనను ఎదుర్కొన్నారు.

### అంబులెన్స్ లేవుడ ఆటోకి డబ్బుల్లేవు

మృతదేహాన్ని చింతాయపాలెంకు తరలించేందుకు ప్రభుత్వ అంబులెన్స్‌ను కోరగా "అందుబాటులో లేవు" అన్న సమా ధానం తప్ప మరొకటి లేదు. ప్రైవేట్ అంబులెన్స్‌కు వేలు, ఆటోకి కనీసం రూ.2000 కావాలన్న మాట వినగానే పేద కుటుంబం చేతులు ఎత్తేసింది. రోజువారీ కూలి పనులతో జీవనం సాగించే కుటుంబానికి అంత మొత్తం సమకూర్చడం సాధ్యం కాలేదు. చివరికి కన్నీళ్ల మధ్యడ మనిషి మరణించిన తర్వాత కూడా అవ మానం తప్పదా అన్న ప్రశ్నతో మృతదేహాన్ని బైక్‌పైనే సుమా రు 10 కిలోమీటర్లు తరలించాల్సిన దుస్థితి ఏర్పడింది. చూసిన వారిని కలచివేసిన దృశ్యం బైక్‌పై మృతదేహాన్ని తీసుకెళ్తున్న దృశ్యం రహదారిపై ఉన్న ప్రతి ఒక్కరినీ కలచివేసింది. మనిషికి బ్రతికుండగా విలువ లేకపోయినా చనిపోయాక అయినా గౌరవం దక్కాలి కదా?" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రశ్నలు ఈ ఘటనతో ప్రభుత్వ వైద్య సదుపాయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏరియా ఆసుపత్రిలో 24 గంటల అంబులెన్స్ సేవలు ఎందుకు లేవు? పేద కుటుంబాలకు మృతదేహ రవాణా కోసం ప్రత్యేక సౌకర్యాలు ఎందుకు అందించలేకపోతున్నారు?'ఉచిత వైద్యం' అని చెప్పే ప్రభుత్వాలుడ ఈ మానవీ య కోణాన్ని ఎందుకు విస్మరిస్తున్నాయి?

ఇది ఒక్క ఘటన కాదుడ వ్యవస్థాత్మక వైఫల్యం

ఇది ఒక్క నాగేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయం మాత్రమే కాదు.

రాష్ట్ర వ్యాప్తంగా పేదలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ అంబులెన్స్ లేక, డబ్బుల్లేక, చివరకు అవమానంతోనే మృతదేహాలను తరలిస్తున్న ఘటనలు పెరుగుతుండటం ఆందోళనకరం. ప్రభుత్వానికి పిలుపు ప్రభుత్వం తక్షణమే స్పందించాలి: ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహ రవాణాకు ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేయాలి. పేద కుటుంబాలకు ఉచిత మృతదేహ రవాణా విధానం అమలు చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రాణం పోయిన తర్వాత కూడా పేదరికం వెంటాడుతుంది అనే కఠిన నిజం మరింత బలపడు తుంది.



## జాన్వీ కపూర్ గత ఏడాదిలా
# మమా అనిపిస్తే సరిపోదు!

జాన్వీ కపూర్ కెరీర్ లో సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతుంది. ఇంకా చెప్పాలంటే డెబ్యూ ధడక్ తర్వాత చేసిన సినిమాలేవి ఆశించిన ఫలితాలు అందించలేదు. టాలీవుడ్ లో లాంచ్ అవ్వనంత కాలం అమ్మడి ఎంట్రీపై విపరీ తమైన బజ్ క్రియేట్ అయింది. కానీ దేవర తో లాంచ్ అయిన తర్వాత అందులో అమ్మడి పాత్రకు ప్రశంసలకు బధులు విమర్శలు ఎదుర్కంది. దేవర కు డివైడ్ టాక్ రాగా, అందులో జాన్వీ పాత్ర విమర్శలకు గురైంది.జాన్వీ ఆరేళ్ల కెరీర్ లో ఏడెనిమిది సినిమాలే చేసింది. వాటిలో చెప్పుకోదగ్గవి ధడక్ .. ఆ తర్వాత దేవర మాత్రమే. దేవరతోపాటు గత ఏడాది మిస్టర్ అండ్ మిస్టర్స్ మహిఉలజ్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ రెండు కూడా ఆశించిన ఫలితాలివ్వలేదు. అంతకు ముందు ఏడాది...ఇంకా ముందుకెళ్లినా? జాన్వీ ఖాతాలో విజయాలు ఎక్కడా కనిపించలేదు. దీంతో జాన్వీ కపూర్ కి బాలీవుడ్ లో ఇప్పటికిప్పుడో సక్సెస్ అనివార్యమైంది.గతం తరహాలో ఇప్పుడు థియేటర్లోకి వచ్చి మమా అనిపిస్తే సరిపోదు. బ్లాక్ బస్టర్ పడాల్సిందే. ప్రస్తుతం జాన్వీ కపూర్ నటిస్తోన్న హిందీలో రెండు చిత్రాలు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ పరమ్ సుందరి చిత్రాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో ఆర్సీ 16లోనూ నటిస్తోంది. ఈ మూడు ఇదే ఏడాది ప్రేక్షకుల ముందు కొస్తున్నాయి. వాటిపై అంచనాల సంగతి పక్కన బెడితే జాన్వీ మాత్రం హిట్ కొట్టాల్సిందేనని టాక్ బలంగా మొదలైంది. ఈ సినిమాలు కూడా అటు ఇటూ అయితే? జాన్వీ సక్సెస్ రేస్ నుంచి పూర్తిగా తప్పుకోవాల్సిందేనని మాట అంతే బలంగా వినిపిస్తుంది.పటౌడీ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన సారా అలీఖాన్ ఇప్పటికే అదే ఫేజ్లో కొనసాగుతుంది. ఆరంభంలో దక్కిన గౌరవం..గుర్తింపు ఇప్పుడు దక్కడం లేదు. కారణం వరుస వైఫల్యాలు ఎదురవ్వడం అన్నది వర్ధమాన భామలంతా గుర్తించాలి. మరి ఈ విషయాల్ని జాన్వీ ఎంత వరకూ పరిగణలోకి తీసుకుంటుందో చూడాలి.

## నటవారసుడిలో
# ఎక్కడుంది లోపం?



సోమవారం టెస్ట్ లో ఘోరంగా విఫలమైన తర్వాత, జునైద్ ఖాన్ – ఖుషి కపూర్ ల లవ్‌యాపా , హిమేష్ రేషమ్మియా నటించిన బాదాస్ రవి కుమార్ రెండూ మంగళవారం కలెక్షన్లలో మరింత తగ్గుదలను చవిచూశాయి. రెండు సినిమాలు ఒకే రోజు అంటే ఫిబ్రవరి 7న విడుదలయ్యాయి. కానీ నాలుగు రోజులకే కలెక్షన్లు లేక చాప చుట్టేసాయని బాలీవుడ్ మీడియా కథనాలు ప్రచురించింది.అయితే లవ్ యాపా నటులు ఇప్పటికీ ప్రచారం కోసం తపిస్తున్నారు. తాజాగా ఇంటర్నెట్ లో ఫరా ఖాన్ – జునైద్ ఖాన్ ల వీడియో ఒకటి వైరల్ అవుతోంది. లవ్‌యాపా ప్రచారంలో భాగంగా జునైద్ తో కలిసి వెళ్లిన ఫరా తన ఇంటి పనిమనిషితో పరాచికం ఆడిన వీడియో కడుపుబ్బా నవ్వించింది. జునైద్ ని చూడగానే ఎవరు ఇది? అని సందేహించడం... ఆమిర్ కొడుకు చాలా పొట్టివాడు! అనే పరిహాసంతో కడుపుబ్బా నవ్విస్తుంది. వారి మధ్య సరదా పరిహాసం అందరినీ చిలౌట్ చేసింది. నిజానికి అమీర్ ఖాన్ పొట్టి. కాబట్టి అతడి వారసుడు కూడా పొట్టిగా ఉండాలని చాలా మంది భావిస్తారు. కానీ జునైద్ చాలా ఎత్తు. ఇక్కడ జునైద్ ఒడ్డూ పొడుగూ మ్యాటర్ కాదు. అతడు నటించిన రొమాంటిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాపైంది. అతడు ప్రజల్ని థియేటర్లకు రప్పించేంత పెద్ద స్టార్ కాలేకపోయాడు. అతడు ఆశించినది సాధించాలి అంటే చాలా దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.ఒక పెద్ద స్టార్ నటవారసుడు వస్తున్నాడు! అనే క్యూరియాసిటీ ప్రజల్లో లేకపోవడం కూడా జునైద్ కి పెద్ద మైనస్. అలాగే పెద్ద సూపర్ స్టార్ వారసుడు కాబట్టి జునైద్ ఎవరికీ అంతు చిక్కని వాడు కాదు. అతడు చాలా సాధా సీదా బోయ్ లా ఉన్నాడు. అందరితో కలిసిపోయే మనస్తత్వం అతడిని స్వీటెస్ట్ బోయ్ గా చూపిస్తోంది. అయితే ఇండస్ట్రీకి కావాల్సింది స్వీటెస్ట్ కాదు.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో దుమారం రేపే హాటెస్ట్ గయ్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బాలీవుడ్ లో అతడు హృతిక్ రోషన్, రణ్ వీర్ లతో పోటీపడటం అంత సులువు కాదు. కనీసం అతడు వైవిధ్యమైన సినిమాలతో ఇతరుల కంటే తాను ఎలా బెస్ట్ అనేది నిరూపించాల్సి ఉంటుంది. కంటెంట్ అతడిని కింగ్ గా మార్చగలదని కూడా విశ్లేషిస్తున్నారు. అమీర్ ఖాన్, ఫరాఖాన్ సహా చాలా మంది సెలబ్రిటీలు ప్రచారం చేసినా కానీ, లవ్ యాపా విజయం సాధించలేదు.

మూడు రోజుల ముందు జరిగిన 'లైలా' సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ చేసిన '151 గొర్రెలు.. 11 గొర్రెలు' కామెంట్ సోషల్




మీడియాలో పెద్ద దుమారమే రేపింది. మూడు రోజుల ముందు జరిగిన 'లైలా' సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ చేసిన '151 గొర్రెలు.. 11 గొర్రెలు' కామెంట్ సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. పృథ్వీ ఎంత కవర్ చేసే ప్రయత్నం చేసినా.. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేయడంలో భాగమే అనడంలో సందేహం లేదు. అసలే ఓటమి బాధ నుంచి ఇంకా కోలుకోలేకపోతున్న వైసీపీ వారికి ఈ కామెంట్ మండేలా చేసింది. దీంతో సోషల్ మీడియా వేదికగా పృథ్వీని టార్గెట్ చేసే క్రమంలో 'లైలా' సినిమా మీద పడిపోయారు. 'బాయ్‌కాట్ లైలా' అంటూ హ్యాష్ ట్యాగ్ పెట్టి రెండు రోజులు ఆ సినిమాను డీగ్రేడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై హీరో విశ్వక్సేన్, నిర్మాత సాహు గారపాటి కలిసి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చినా.. విశ్వక్ సారీ కూడా చెప్పినా కూడా వైసీపీ ఫ్యాన్స్ తగ్గట్లేదు. వివరణలో లోపాలు వెతుకుతూ.. అలాగే విశ్వక్ మిడిల్ ఫింగర్ చూపిస్తున్న 'లైలా' పోస్టర్లను చూపిస్తూ అతణ్ని, సినిమాను మరింతగా టార్గెట్ చేస్తూనే ఉన్నారు. బాయ్‌కాట్ లైలా.. బాయ్‌కాట్ లైలా అంటూ ఊగిపోతున్నారు. సినిమా ఎలా ఆడుతుందో చూస్తాం అంటూ తొడగొడుతున్నారు. ఐతే బాలీవుడ్లో ఇలాంటి బాయ్‌కాట్ ఉద్యమాలు ఎలా శ్రుతి మించి.. వికటించాయో తెలిసిందే. మరీ ఎక్కువ టార్గెట్ చేయాలని చూస్తే ఏం జరుగుతుందో 'పఠాన్' లాంటి సినిమాలు రుజువు చేశాయి. జనాలకు ఈ బాయ్‌కాట్ స్లోగన్లు చిరాకు తెప్పించి, షారుఖ్ మీద సానుభూతి పెరిగి.. ఆ సినిమా అవ్వాల్సిన దాని కంటే పెద్ద హిట్ అయింది. దీంతో బాయ్‌కాట్ బ్యాచ్ నోళ్లు మూతపడ్డాయి. ఇప్పుడు 'లైలా' విషయంలో అలాగే జరిగినా ఆశ్చర్యం లేదు. సారీ చెప్పాక కూడా సినిమా చంపేస్తాం అంటూ వార్నింగ్‌లు ఇస్తే.. మిగతా వర్గాల నుంచి 'లైలా' మద్దతు లభించడం ఖాయం. అసలిక్కడ వైసీపీ బ్యాచ్.. 'లైలా'కు ఫ్రీ పబ్లిసిటీ ఇస్తోందనే చర్చ కూడా జరుగుతోంది. పెద్దగా హైప్ లేని ఈ సినిమా గురించి మూడు రోజులుగా సోషల్ మీడియాలో ఇంత చర్చ జరిగేలా చేసి, బజ్ పెరగడానికి కారణం వైసీపీ వాళ్లే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో కంటెంట్ ఉన్నట్లయితే సినిమా పెద్ద హిట్ అయి కూర్చున్నా ఆశ్చర్యం లేదు. అదే సమయంలో సినిమాలో విషయం లేకపోతే.. వైసీపీ వాళ్లు దాన్ని ప్రత్యేకంగా తొక్కడం అంటూ ఏమీ ఉండదు. అదే చతికిలపడుతుంది.

# లైలా'ను టార్గెట్ చేయడం.. మంచికేనా?



## నా వ్యాఖ్యలను ఎవరూ
# తప్పుగా అనుకోవద్దు: అనసూయ

అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. జబర్దస్త్ షో ద్వారా అనసూయ బాగా పాపులరైన విషయం తెలిసిందే. ఆ షోలో తన యాంకరింగ్ తో పాటూ అందాలతో కూడా ఆకట్టుకుంది అనసూయ. ఓ వైపు యాంకర్ గా చేస్తూనే సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన అనసూయ రామ్ చరణ్ నటించిన రంగస్థలంలో రంగమ్మత్తగా నటించి మంచి గుర్తింపు అందుకుంది. ఆ సినిమా తర్వాత అనసూయ యాంకరింగ్ మానేసి పూర్తిగా సినిమాల వైపు మళ్లింది. రీసెంట్ గా వచ్చి సెన్సేషనల్ హిట్ గా నిలిచిన పుష్ప2లో కూడా అనసూయ నటించిన విషయం తెలిసిందే. సినిమాల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటుంది అనసూయ. అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. తాజాగా అనసూయ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. నేను నాకు ఎదురైన అనుభవాన్ని, నేను చూసిన సంఘటనలను మాత్రమే షేర్ చేసుకున్నాను తప్పించి ఎవరినీ బ్లేమ్ చేయలేదని, కేవలం అందరికీ అవగాహన రావాలనే అలా మాట్లాడానని, నేను అనని వాటిని అన్నట్టు ఎవరూ ప్రొజెక్ట్ చేయొద్దని అనసూయ పోస్ట్ చేసింది. అంతేకాదు, ఎవరేమనుకున్నా అవేమీ తన క్యారెక్టర్ ను డిసైడ్ చేయలేవని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని, తనను అర్థం చేసుకునే వారికి మాత్రమే తన ప్రేమను అందిస్తానని అనసూయ ట్వీట్ లో పేర్కొంది. దీంతో అనసూయ ఈ ట్వీట్ ఎవరిని ఉద్దేశించి వేసిందనేది ఆసక్తికరంగా మారింది. అయితే రీసెంట్ గా అనసూయ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూలో తన డ్రెస్సింగ్ గురించి, ఫ్యామిలీ గురించి, రిలేషన్‌షిప్ గురించి అనూ ఎన్నో చెప్పుకొచ్చింది. తన వ్యాఖ్యల వల్ల అందరూ అనసూయను నెట్టింట తెగ ట్రోల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అనసూయ ఆ ట్వీట్ చేసిందని అర్థమవుతుంది. ప్రస్తుతం అనసూయ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతుంది. అయినా ఇలా వివాదాల్లో నిలవడం అనసూయకు కొత్తేమీ కాదు.

## టీజర్.. తగలబెట్టేసేలా
# విజయ్ 'కింగ్‌డమ్'



ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్ట్ రానున్న అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్‌డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో 'అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో, యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్ %ఖ+ఖీ% తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది. విజువల్ ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉండటంతో పాటు, ఇందులోని పవర్‌ఫుల్ డైలాగ్స్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమా సీరియస్ టోన్‌ను పెంచేశాయి. తమిళంలో సూర్య, హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ముగ్గురు స్టార్ హీరోలు తమ గొంతుతో టీజర్‌కి స్పెషల్ ఎలివేషన్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ టీజర్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి. టీజర్ విడుదల అనంతరం, సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చింది. 2025 మే 30న కింగ్‌డమ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ ప్రకటన వచ్చినప్పటి నుంచి సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన చిత్రం కానుంది. ప్రేక్షకులు కూడా ఈ టీజర్‌ని అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. ఇక సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తికి బోదులబండ సర్పంచ్ కట్టెకోల నాగార్జునగౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం



**ఖమ్మం//ఫిబ్రవరి 10 ఆకాంక్ష :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదుల బండ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున గౌడ్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సన్మానం సర్పంచ్ స్వగృహం నాగార్జున గౌడ్ గృహంలో జరిగింది.డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను చూసి ఈ సన్మానం చేసినట్లు సర్పంచ్ కట్టెకోల నాగార్జున గౌడ్ తెలిపారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 118 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్, బూరస్వరూప గౌడ్, బోదుల బండ గ్రామ పెద్దలు కట్టెకోల చిన్ని కృష్ణయ్య , మాజీ పిఎసిఎస్ చైర్మన్ అనంతు కాశయ్య, వార్డ్ మెంబర్ చింతలపాటి భాస్కర్, కట్టెకోల వెంకటాద్రి, చింతలపాటి నరేష్, గుండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండల రాణి పెట్ గ్రామంలో గ్రామ సభ



**మిడ్జిల్//ఫిబ్రవరి 10 ఆకాంక్ష :** మిడ్జిల్ మండల రాణి పేట గ్రామంలో సెక్రటరీ సుదర్శన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాధవి మల్లేష్ ఉప సర్పంచ్ పర్వీన్ జమీర్ వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఇందులో గ్రామ ప్రజలు పాల్గొన్నారు గ్రామంలో పలు సమస్యల గురించి అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే ఎండాకాలంలో ప్రజలకు మంచినీళ్లకు ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి నీరు అందించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా కరెంటు గానీ మురికి కాల్వల గురించి తగు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఈ సభలో మాట్లాడారు. ఈ సభలో పాల్గొన్న. గ్రామ సర్పంచ్ మాధవి మల్లేష్. ఉపసర్పంచ్ పర్వీన్ జమీర్. వార్డు సభ్యులు వెంకటేష్. మసూద్. మాసయ్య. రేణమ్మ. సెక్రటరీ సుదర్శన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొమురవెల్లి మండలంలోని తపస్పల్లి గ్రామంలో జూనియర్ లైన్మెన్ గా నిధులు నిర్వహిస్తున్న బొంగోని సంపత్ గారిని నుంచి సస్పెండ్ చేయాలని




**కొమురవెల్లి మండలంఫిబ్రవరి 10 ఆకాంక్ష :** తపాస్పల్లి గ్రామంలోని సర్పంచ్ పుట్ట కనకరాజు ఉపసర్పంచ్ నర్సింలు మరియు వార్డు సభ్యులు కొమురవెల్లి మండల ఏఈ గారికి లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది. విషయం ఏమనగా తపస్సు పల్లి గ్రామంలో లైన్మెన్ తపస్ పల్లి గ్రామంలో కొద్ది రోజులుగా రైతుల దగ్గర అదనంగా డబ్బులు వస్తువులు చేస్తున్నారని మరియు పనిచేస్తానని వాళ్ల దగ్గర స్వయంగా డబ్బులు తీసుకుంటున్నారని వాపోతున్నారు ఇట్టి విషయంలో ఎల కనకయ్య గారు గ్రామపంచాయతీలో మాట్లాడుతూ నా వద్ద 5000 రూపాయలు తీసుకొని పనిచేయడం లేదని ఎప్పుడు అడిగినా తర్వాత చేస్తా అని అంటున్నారు పని మాత్రం చేయడం లేదని మరియు కొండపాక లచ్చవ్వ తపస్సు పల్లి నాలుగో వార్డు సభ్యురాలు దగ్గర ఏజీయల్ సంబంధించి 7000 రూపాయలు డిడి కడతాను తీసుకొని ఇంతవరకు డబ్బులు ఇవ్వడం లేదు డిడి కట్టలేదని గ్రామసభలో పేర్కొన్నారు ఇట్టి విషయంలో సంపత్ గారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు మరియు హైదరాబాద్ వాసి ఫరహాదు గారు మాట్లాడుతూ ఫోన్ ద్వారా కొమురవెల్లి ఏఈ గారికి మీటరు ఇప్పిస్తా అని తపాస్పల్లికి చెందిన పుట్ట కనకరాజు మరియు లైన్మెన్ సంపత్ 14వేల రూపాయలు తీసుకున్నారు మీటర్ ఇవ్వడం లేదని ఏఈ గారికి కంప్లీట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పుట్ట కనకరాజు మాట్లాడుతూ బొంగును సంపత్ గారిని వెంటనే సస్పెండ్ చేసి అతను ప్లేస్ లో వేరే లైన్మెన్ ని తపస్పల్లికి పంపియవలసిందిగా లిఖితపూర్వకంగా కొమురవెల్లి ఏఈ గారికి లెటర్ ద్వారా సమర్పించారు మరియు కొన్ని ఊరు సమస్యలు కూడా లెటర్లో చేర్చి సమస్యలు నెరవేర్చాలని ఏఈ గారిని కోరడం జరిగింది.

## ప్రథమ స్థానం దక్కడంపై డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కితాబు




**నాగర్ కర్నూల్ // కొమురవెల్లి మండలంఫిబ్రవరి 10 ఆకాంక్ష :** క్షయ వ్యాధి నిర్మూలనలో జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి సల్పడం వల్ల రాష్ట్రంలో నాగర్ కర్నూల్ జిల్లాకు ప్రథమ స్థానం దక్కడం అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీంద్రనాయక్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆకస్మిక పర్యటనకు మంగళవారం విచ్చేసిన రవీంద్ర నాయక్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ మాట్లాడుతూ... క్షయ నిర్మూలనలో రాష్ట్రంలో నాగర్కర్నూల్ జిల్లాకు ప్రథమ స్థానం దక్కిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం, అవిశ్రాంతంగా స్క్రీనింగ్ మొబైల్ క్యాంపులు నిర్వహించడం, గ్రామాలలో వ్యాధి అనుమానితులందరినీ, స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి ఎక్స్రే మరియు తెమ్మడ పరీక్షలు చేయడం తద్వారా వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో మందుల అందించడం, పూర్తి కాలం చికిత్స తీసుకోవడం, వారికి వ్యాధి నయమైనట్లు, పరీక్షల్లో తేలడం, అవసరమైన వారికి నెలవారి బత్యం, డి బి టి ద్వారా నగదును బదిలీ చేయడం, వంటి రంగాలలో మొదటి స్థానంలో నిలవడం పట్ల రాష్ట్ర అధికారి రవీంద్ర నాయక్ జిల్లా అధికారులను, ప్రోగ్రాం అధికారులను, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో లను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సూపర్వైజరిస్టాప్, క్షయ వ్యాధి ఉద్యోగులను, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. రాబోయే రోజుల్లో మరింత సమర్థవంతంగా పనిచేసే జిల్లా నుండి క్షయ వ్యాధిని పూర్తిగా పారద్రోలాలని పిలుపునిచ్చారు.

## బ్రహ్మగుణేశ్వర ఆలయ సమీపంలో అందరికీ అందుబాటులో బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం.

ప్రొప్రైటర్: ఎం. పరమేష్



**ఫిబ్రవరి 10 ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని పవిత్రక్షేత్రమైన బ్రహ్మగుండేశ్వర స్వామి ఆలయానికి అతి సమీపంలో విశాలమైన, సౌకర్యవంతమైన బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ నూతనంగా ప్రారంభించబడింది.వెయ్యి మందికి పైగా కూర్చొనే సామర్థ్యం కలిగిన ఈ ఫంక్షన్ హాల్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించబడినట్లు ప్రొప్రైటర్ ఎం. పరుశురాం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ సౌందర్యాల మధ్య మహా పుణ్యక్షేత్రమైన బ్రహ్మగుండేశ్వర స్వామి ఆశీస్సులతో ఆలయానికి సమీపంలో ఈ ఫంక్షన్ హాల్ నిర్మించామని చెప్పారు. పెళ్లిళు ,, నిశ్చితార్థాలు, రిటైర్మెంట్, ఎల్లమ్మలు, సుంకులమ్మలు, మారెమ్మలు, పుట్టినరోజు వేడుకలు, కుటుంబ సమ్మేళనాలు మరియు ఇతర శుభకార్యాలకు అనుకూలంగా ఉండే విధంగా విస్తృత సౌకర్యాలతో హాల్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు.ఫంక్షన్ హాల్‌లో వెయ్యి మందికి పైగా కూర్చొనే విస్తీర్ణం ఉండగా, భోజనశాలలో ఒకేసారి 500 మందికి పైగా భోజనం చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెళ్లి కుమారుడు మరియు పెళ్లి కుమార్తెకు వేరువేరుగా ప్రత్యేక గదులు నిర్మించడంతో పాటు, వంటశాలలకు ప్రత్యేక స్థలం, వంట సామాగ్రిని భద్రపరచుకునేందుకు స్టోర్ రూమ్ సదుపాయం కూడా కల్పించారు.అదనంగా, పురుషులు మరియు మహిళల కోసం వేరువేరుగా బాత్రూం సౌకర్యాలు ఏర్పాటు చేయగా, ఫంక్షన్‌కు వచ్చిన అతిథుల కోసం నాలుగు ప్రత్యేక గదులు నిర్మించారు. ఈ గదులను ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్న వారు ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే ధరల్లో అన్ని సౌకర్యాలతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎటువంటి శుభకార్యాలకైనా బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ ఎల్లవేళలా అద్దెకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## అందరికీ అందుబాటులో బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం.




ప్రొప్రైటర్: ఎం. పరమేష్



మండల పరిధిలోని పవిత్రక్షేత్రమైన బ్రహ్మగుండేశ్వర స్వామి ఆలయానికి అతి సమీపంలో విశాలమైన, సౌకర్యవంతమైన బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ నూతనంగా ప్రారంభించబడింది.వెయ్యి మందికి పైగా కూర్చొనే సామర్థ్యం కలిగిన ఈ ఫంక్షన్ హాల్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించబడినట్లు ప్రొప్రైటర్ ఎం. పరమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ సౌందర్యాల మధ్య మహా పుణ్యక్షేత్రమైన బ్రహ్మగుండేశ్వర స్వామి ఆశీస్సులతో ఆలయానికి సమీపంలో ఈ ఫంక్షన్ హాల్ నిర్మించామని చెప్పారు. పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, రిటైర్మెంట్ వేడుకలు, కుటుంబ సమ్మేళనాలు మరియు ఇతర శుభకార్యాలకు అనుకూలంగా ఉండే విధంగా విస్తృత సౌకర్యాలతో హాల్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు.ఫంక్షన్ హాల్‌లో వెయ్యి మందికి పైగా కూర్చొనే విస్తీర్ణం ఉండగా, భోజనశాలలో ఒకేసారి 500 మందికి పైగా భోజనం చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెళ్లి కుమారుడు మరియు పెళ్లి కుమార్తెకు వేరువేరుగా ప్రత్యేక గదులు నిర్మించడంతో పాటు, వంటశాలలకు ప్రత్యేక స్థలం, వంట సామాగ్రిని భద్రపరచుకునేందుకు స్టోర్ రూమ్ సదుపాయం కూడా కల్పించారు.అదనంగా, పురుషులు మరియు మహిళల కోసం వేరువేరుగా బాత్రూం సౌకర్యాలు ఏర్పాటు చేయగా, ఫంక్షన్‌కు వచ్చిన అతిథుల కోసం నాలుగు ప్రత్యేక గదులు నిర్మించారు. ఈ గదులను ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్న వారు ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే ధరల్లో అన్ని సౌకర్యాలతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎటువంటి శుభకార్యాలకైనా బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ ఎల్లవేళలా అద్దెకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

### అంగన్వాడీ వేతనాల పెంపు సహా సమస్యల పరిష్కారానికి

## ఫిబ్రవరి 12 సమ్మెకు సంఘాల పిలుపు.

**వెల్దుర్తి//ఫిబ్రవరి 10 ఆకాంక్ష :** అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంపు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయడం, సంక్షేమ పథకాలు అమలు చేయడం తదితర సమస్యల పరిష్కారం కోసం మూడు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గాంధీనగర్‌లో సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఐసిడిఎస్ డైరెక్టర్ శ్రీ వేణుగోపాల రెడ్డి గారిని కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.మన రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారు. అయితే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం 2023 డిసెంబర్‌లో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాం. ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చింది.కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను కలిసినా నేటి వరకు వేతనాల పెంపు జరగలేదు.కనీసం రానున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా అయినా వేతనాలు పెంచాలని కోరుతున్నాం.రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. అయితే ఇంకా అర్హత ఉన్న మినీ వర్కర్లను మెయిన్ సెంటర్లుగా మార్చలేదు. మరో 1810 మినీ సెంటర్లను క్వాలిఫికేషన్ లేదని చూపించి అప్‌గ్రేడ్ చేయలేదు. వీరు వర్కర్, హెల్పర్ పనులు చేస్తూ సెంటర్ నిర్వహణలో అనుభవం సంపాదించారు. అందువల్ల వారికి క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, అప్‌గ్రేడ్ అయిన వారందరికీ వర్కర్లతో సమాన వేతనాలు ఇవ్వాలని కోరుతున్నాం.2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని జీఓ నెం.8 విడుదల చేశారు. కానీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలుకు కావాల్సిన గైడ్‌లైన్స్ ఇప్పటివరకు రూపొందించలేదు. 2025 డిసెంబర్ తర్వాత కొంతమంది అంగన్వాడీలు రిటైర్ అయ్యారు, కొంతమంది సర్వీసులో ఉండగానే మరణించారు. వారికి ఎటువంటి ప్రయోజనాలు అందలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు సరిగా అమలుకావడం లేదు. హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం వలన అర్హులకు అవకాశాలు కోల్పోతున్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు ఇస్తున్న సాయంత్రం స్నాక్స్ కూడా నిలిపివేశారు.అందువల్ల మా ఈ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నాం: .1) అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలి. 2) పెండింగ్‌లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలి. 3) గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ వెంటనే రూపొందించాలి. 4) వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. 5) అంగన్వాడీలకు అర్బన్, రూరల్ తేడా లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి. 6) హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ రూపొందించి అమలు చేయాలి. 7) పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 8) మే నెలంతా వేసవి సెలవులపై జీఓ వెంటనే జారీ చేయాలి. 9) లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు పరిమాణం పెంచాలి. 10) మెనూ చార్జీలు పెంచాలి. 11) అంగన్వాడీలకు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి. 12) ప్రీ స్కూల్ వ్యవస్థను బలోపేతం చేయాలి. 13) ప్రీ స్కూల్ పిల్లలకు “తల్లికి వందనం” పథకాన్ని అమలు చేయాలి. 14) 5 సంవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లలో ఉండేలా జీఓ జారీ చేయాలి. 15) ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ పునఃప్రారంభించాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, రాష్ట్ర అధ్యక్షురాలు గజలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జె.లవతమ్మ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వరల్డ్‌కప్ ముందు బయటపడ్డ భారత్ బలహీనత!- ప్రత్యర్థులకు ప్లస్ పాయింట్ అవుతుందా

### భారత్ న్యూజిలాండ్ – సిరీస్‌లో తొలి ఓటమి- వరల్డ్‌కప్ ముంగిట ఆ విషయంలో ఆందోళన



స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ తొలి ఓటమి చవిచూసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో భారత్ జోరు మీదుండడంతో క్వీన్‌స్వీప్ పక్కా అని ఫ్యాన్స్ భావించారు. కానీ, బుధవారం విశాఖపట్టణంలో జరిగిన నాలుగో మ్యాచ్‌లో 50 పరుగులు తేడాతో కివీస్ నెగ్గింది. 216 పరుగుల భారీ ఛేదనలో భారత్ 18.4 ఓవర్లలో 165 స్కోర్‌కే పరిమితమైంది. దీంతో టీమ్‌ఇండియా అభిమానుల్లో ఓ విషయంపై ఆందోళన నెలకొంది.

### అదే టీమ్‌ఇండియా బలహీనతా

పొట్టి ఫార్మాట్‌లో టీమ్‌ఇండియా దూసుకుపోతున్నప్పటికీ, టీ20 వరల్డ్ కప్ ముంగిట ఓ అంశం కలవరపెడుతోంది. టీ20ల్లో ఇప్పటికే భారత్ వరుసగా 11 సిరీస్ ల్లో విజయం సాధించి జోష్ లో ఉంది. అయితే 210+ పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మాత్రం తడబాటుకు గురవుతోంది. జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ టీ20 చరిత్రలో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా 210 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి కూడా ఛేదించలేదు. దీంతో ఇది వరల్డ్ కప్ ముంగిట భారత్‌కు బలహీనతే అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు.

### 20 హిస్టరీ ఇదీ!

భారత్ 20 క్రికెట్‌లో ఇప్పటిదాకా 118 సార్లు ఛేజ్ చేసింది. అందులో 80 మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా 210 టార్గెట్ లేకపోవడం గమనార్హం. మరో 34 టీ20ల్లో ఓటమి పాలైంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల ఫలితాలు తేలలేదు.

### ప్రత్యర్థులకు ఛాన్స్!

వాస్తవానికి టీమ్‌ఇండియా తొలుత బ్యాటింగ్ చేసిన సందర్భాల్లో భారీ స్కోర్లు సాధించింది. ఈ సిరీస్ లోనూ మూడో మ్యాచ్‌లో 154 పరుగుల లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే అందుకొని రికార్డు సృష్టించింది. అయితే ఆ తర్వాత మ్యాచ్ లో మాత్రం డీలా పడిపోయింది. సిరీస్ లో జోష్ మీదున్న భారత్ 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోవడం అభిమానులకు నిరాశ కలిగించింది. త్వరత్వరగా వికెట్లు పడడం, ఒత్తిడి పెరిగిపోవడంతో ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో టీ20ల్లో 210 కంటే ఎక్కువ పరుగులు సాధిస్తే భారత్‌పై విజయం ఖాయం అనే పరిస్థితి తలెత్తింది. ఇది ప్రత్యర్థులకు అవకాశంగా మారుతోంది. ఒకవేళ తొలుత బ్యాటింగ్ చేసి 201కంటే ఎక్కువ రన్స్ చేస్తే, టీమ్‌ఇండియాను ఒత్తిడిలోకి నెట్టవచ్చు అని భావించే అవకాశం ఉంది. అందుకే ఇప్పటికైనా భారీ ఛేదనలో టీమ్‌ఇండియా ఒత్తిడికి లోనవకుండా, ఎంతటి లక్ష్యాన్నైనా అందుకునేలాగా జట్టులో మార్పు రావాలని ఆశిస్తున్నారు.

### ముందుంది వరల్డ్ కప్

మరో 9 రోజుల్లో పొట్టి కప్పు టోర్నమెంట్ షురూ కానుంది. ఇది మెగా టోర్నమెంట్ కాబట్టి, ఇందులో మేటి జట్లతోనూ ఆడాల్సి ఉంటుంది. ముఖ్యంగా నాకౌట్ మ్యాచ్ ల్లో ఇలాంటి పరిస్థితి తలెత్తితే, పట్టు వీడకుండా పోరాడాల్సిందే. లేదంటే టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదం ఎదురయ్యే అవకాశం ఉంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com